FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

తొలి ఆకాంక్ష
TGTEL/25/A1964
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :130 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ బుధవారం- 31 -డిసెంబర్ - 2025

# ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'కాండిడా ఆరిస్' ఫంగస్



చికిత్స అందించినా 50 శాతానికి పైగా మరణాలు

చర్మంపై ఎక్కువ కాలం ఉంటూ ఇతరులకు వ్యాప్తి

సాధారణ ల్యాబ్ పరీక్షల్లో గుర్తించడం కష్టం

ఢిల్లీ : భారతీయ పరిశోధకుల నేతృత్వంలో జరిగిన ఓ తాజా అధ్యయనం ఆరోగ్య రంగంలో ఆందోళనకర విషయాలను వెల్లడించింది. డ్రగ్ రెసిస్టెంట్ (మందులకు లొంగని) ఫంగల్ జాతి 'కాండిడా ఆరిస్' ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోందని, ఇది గతంలో కంటే ప్రాణాంతకంగా మారుతోందని హెచ్చరించింది. ఢిల్లీలోని వల్లభ్‌భాయ్ పటేల్ చెస్ట్ ఇన్‌స్టిట్యూట్, అమెరికాకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ (ఎన్‌ఐహెచ్) సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈ ప్రమాదకరమైన మిగతా..2లో

# మే 4 నుంచి తెలంగాణ ఈఏపీసెట్




పలు ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

మే 4 నుంచి 11 వరకు టీజీ ఈఏపీసెట్ నిర్వహణ

జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో టీజీ ఈఏపీసెట్ నిర్వహణ

హైదరాబాద్: ఇంజినీరింగ్, ఫార్మా , అగ్రికల్చర్ సహా పలు కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్షల షెడ్యూల్?ని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. సోమవారం ఆయా పరీక్షలకు సంబంధించి కన్వీనర్లను ప్రకటించిన ఉన్నత విద్యా మండలి తాజాగా పరీక్షల షెడ్యూల్ ని ప్రకటించింది. ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీ ఈఏపీసెట్ పరీక్షను జేఎన్?టీయూ ఆధ్వర్యంలో మే 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్నారు. మిగతా..2లో

## సంక్రాంతి ముంగిట హైదరాబాద్ విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు



- హైవేలపై సంక్రాంతి ట్రాఫిక్ నివారణకు ఉన్నతాధికారులతో మంత్రి కోమటిరెడ్డి సమీక్ష
- జనవరి 8 నుంచి హైదరాబాద్ విజయవాడ మార్గంలో భారీ రద్దీ అంచనా
- పండుగ వేళ హైవే లేన్‌లు మూసివేసే పనులు నిలిపివేయాలని ఆదేశం
- కీలక జంక్షన్లలో భారీగా ట్రాఫిక్ పోలీసుల మోహరింపు

# అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

- అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా హరీష్ రావు, సబిత, తలసాని
- శాసనమండలి ఉపనేతలుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి
- మండలి విప్‌గా దేశపతి శ్రీనివాస్‌కు బాధ్యతలు
- అసెంబ్లీ శీతాకాల సమావేశాల వేళ కేసీఆర్ కీలక నిర్ణయం



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ మరియు శాసన మండలిలో పార్టీ తరఫున వ్యవహరించాల్సిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను ఖరారు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా మిగతా..2లో

## దొంగచేతికి తాళాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి తీరు..

- నల్లమలసాగర్ అక్రమ నిర్మాణానికి సూత్రధారి చంద్రబాబు అయితే పాత్ర దారి రేవంత్ రెడ్డి అని హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.
- తెలంగాణ జలదోపిడియేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు.



హైదరాబాద్: : ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల, నల్లమలసాగర్ ఏ ప్రాజెక్టైనా అందులో జరిగేది తెలంగాణ జలదోపిడియేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. గోదావరి బనకచర్లతో జల దోపిడికి ప్రయత్నం చేసిన ఏపీ తన నష్టాన్ని తగ్గించడం కోసం బనకచర్ల నుంచి నల్లమల సాగర్‌కు మార్చుకుందని ఆరోపించారు. ఇవాళ తెలంగాణ భవన్?లో మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. నల్లమలసాగర్ అక్రమ నిర్మాణానికి సూత్రధారి చంద్రబాబు,

## ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం



- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదా జియా మృతి పట్లనరేంద్ర మోదీ తీవ్ర విచారం
- ఎక్స్‌లో పోస్ట్ పెట్టిన భారత ప్రధాని

ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బీఎన్?పీ చీఫ్ ఖలీదా జియా మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఖలీదా జియా మరణంపై విచారం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు' అమిత్ షా పర్యటనపై మమతా కౌంటర్

బంగ్లాదేశ్- భారత్ సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్‌లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందన్న మమతా



ఢిల్లీ : బంగాల్? పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. బీజేపీ నేతలను మహాభారతంలోని దుర్యోధన, దుశ్శాసన లాంటి పౌరాణిక పాత్రలతో పోల్చారు. బంగ్లాదేశ్ సరిహద్దులో కంచె ఏర్పాటు చేయడానికి తృణమూల్ ప్రభుత్వం భూమి ఇవ్వడం లేదన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను తిప్పికొట్టారు. సరిహద్దుల్లో కంచె నిర్మించేందుకు పెట్రాపోల్, అండాల్?లో తమ ప్రభుత్వం భూమిని కేటాయించిందని గుర్తు చేశారు. బంకురా జిల్లాలో ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న మమతా బెనర్జీ, అమిత్ షా నిప్పులు చెరిగారు. "శ"శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించేందుకు బంగాల్?కు వచ్చారు. ఎన్నికలు రాగానే దుశాసన, దుర్యోధనలు ఇద్దరు కనిపిస్తారు. ఈరోజు వచ్చి మమతా బెనర్జీ భూమి ఇవ్వట్లేదని వారు చెబుతున్నారు. మరి పెట్రాపోల్?, అండాల్?కు భూమిని ఎవరు ఇచ్చారు? 14 ఏళ్ల క్రితం ఇక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయో ఒకసారి గుర్తు చేసుకోండి. ఈ సమయంలో బంకురాలో ఎంతో అభివృద్ధి జరిగింది. నీటి ఎద్దడిని అధిగమించాం. ఇంకా కేవలం బంగాల్? నుంచే ఆక్రమణదారులు వస్తున్నారని అన్నారు. మరి అదే నిజమైతే మిగతా..2లో

## ఎన్నికల్లో లబ్ధికి బంగ్లాదేశీయుల చొరబాట్లకు మమత సహకరిస్తున్నారు

- 2026లో బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం: అమిత్‌షా
- రాజకీయ హింసలో వామపక్షాలను టీఎంసీ మించిపోయింది



ఢిల్లీ : బంగాల్‌లో మూడింట రెండొంతుల మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా అన్నారు. బంగాల్ ప్రజలు టీఎంసీ సహా కాంగ్రెస్?, లెఫ్ట్ పార్టీలకు బంగాల్ ప్రజలు అవకాశం ఇచ్చారని, ఈసారి బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న అమిత్? షా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. "2014 ఎన్నికల్లో మాకు 17శాతం ఓట్లు, రెండు సీట్లు వచ్చాయి. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో మాకు 10శాతం ఓట్లు, కేవలం మూడు అసెంబ్లీ స్థానాల్లో గెలిచాం. అదే 2019 లోక్?సభ ఎన్నికలకు వచ్చేసరికి మిగతా..2లో

## దుర్గం చెరువు కబ్జా ఎలా జరిగిందో శాటిలైట్ చిత్రాలు విడుదల చేసిన హైడ్రా



దుర్గం చెరువు ఆక్రమణలకు అద్దం పడుతున్న

హైడ్రా విడుదల చేసిన శాటిలైట్ చిత్రాలు

ఇనార్బిట్ మాల్ వైపు కబ్జా కోరల్లో చిక్కుకున్న

5 ఎకరాల స్థలం స్వాధీనం

మట్టితో పూడ్చి పార్కింగ్ పేరుతో

నెలకు రూ.50 లక్షల దందా చేసిన వైనం

## ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్



- రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్న విరూపాక్షి
- విరూపాక్షికి ఫోన్ చేసి పరామర్శించిన జగన్
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన వైసీపీ అధినేత

# రోడ్లపై చెత్త, గుంతా రెండూ కనిపించొద్దు..

రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం.

రోడ్లపై చెత్త, గుంతా రెండూ కనిపించొద్దు.. రేవంత్ కీలక ఆదేశాలు




హైదరాబాద్: ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్-అర్బన్ రీజియన్ ఎకానమీ ఏరియా లో ప్రణాళి కాబద్ధమైన అభివృద్ధి సాధించాలన్న లక్ష్యంతో నగరాన్ని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా పునర్వ్యవస్థీకరించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. కోర్-అర్బన్ రీజియన్‌ను మొత్తంగా ప్రక్షాళన చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి అను గుణంగా వచ్చే ఐదేళ్లకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని హైదరాబాద్ నగర జోనల్ కమిషనర్లను ఆదేశించారు. నగరాన్ని వివిధ జోన్లుగా పునర్వ్యవస్థీకరించిన నేపథ్యంలో కొత్తగా నియమితులైన జోనల్ కమిషనర్లతో ముఖ్యమంత్రి ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ల కు

## కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం తుది నోటిఫికేషన్

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది.
- ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.



ఆకాంక్ష
బుధవారం- 31 -డిసెంబర్ - 2025

మొదటి పేజీ తరువాయి

## బంగాల్‌కు దుశ్శాసనుడు వచ్చారు' అమిత్ షా పర్యటనపై మమతా కౌంటర్

“ఏఐ ఆధారంగా చేస్తున్న ఎస్?ఐఆర్? ప్రక్రియ ఒక పెద్ద మోసం. ఓటర్? జాబితాలో నుంచి నిజమైన ఒక్క ఓటర్?ను తొలగించినా ఎన్నికల సంఘాన్ని ముట్టడిస్తాం. ఎస్?ఐఆర్? వల్ల బంగాల్?లో సుమారు 60మందికి పైగా మరణించారు. పత్రాలు వెరిఫికేషన్? పేరిట వృద్ధులను కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు. ఇలాంటి వేధింపులను బంగాల్ ప్రజలు సహించరు. బంగాల్?లో అధికారంలో వచ్చేందుకు బీజేపీని ప్రజలు అనుమతించరు. ఎన్నికల సమయంలో వారు బంగారు బంగాల్? చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇతర రాష్ట్రాల్లో బంగాలీ మాట్లాడుతుంటే దాడులు చేస్తున్నారు.” అని మమతా బెనర్జీ ఆరోపించారు. 14 సంవత్సరాలుగా భయానికి, అవినీతికి పశ్చిమ బెంగాల్ గుర్తింపుగా మారిందన్న అమిత్‌షా వ్యాఖ్యలను మమతా తప్పుబట్టారు. 14 ఏళ్లలో బంగాల్‌లో నీటి సంక్షోభాన్ని పరిష్కారం చూపడంతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. 2026 ఎన్నికల్లో గెలిచి బంగాల్?లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న అమిత్ షా వ్యాఖ్యలపై అధికార టీఎంసీ తీవ్రంగా మండిపడింది. మూడింట రెండొంతుల మెజారిటీతో అధికారంలోకి వస్తామని నిరాధార ఆరోపణలు, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ కనీసం 50 సీట్ల మార్కును సైతం దాటదని టీఎంసీ సీనియర్ నేత బ్రత్య బసు జోస్యం చెప్పారు. షా పర్యటకుడిలా బంగాల్?కు వస్తూనే ఉంటారని, ఇలాంటి పర్యటనల వల్ల ఎలాంటి లాభం లేదని తెలిపారు. అంతకుముందు కోల్?కతాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగించిన షా, మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ప్రయోజనం కోసం టీఎంసీ పార్టీ బంగ్లాదేశీయుల చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని ఇవ్వకపోవడం వల్లే భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కేంద్రం కంచె వేయలేకపోతోందని దుయ్యబట్టారు. సరిహద్దుల్లో చొరబాట్లు కేవలం బంగాల్‌కు సంబంధించిన సమస్య మాత్రమే కాదని, మొత్తం దేశానికి సంబంధించిన సమస్యని అభిప్రాయపడ్డారు. 2026 ఎన్నికల్లో రాష్ట్రంలో మూడింట రెండొంతుల మెజారిటీతో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సరిహద్దుల వద్ద చొరబాట్లను ఆపుతామని, అక్రమ వలసదారులను బంగాల్ నుంచి తరిమికొడతామని హామీ ఇచ్చారు.

## ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న 'కాండిడా ఆరిస్' ఫంగస్

ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏటా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 65 లక్షల మందిపై ప్రభావం చూపుతున్నాయని పరిశోధకులు తెలిపారు. దీని తీవ్రత ఎంతలా ఉందంటే.. యాంటీ ఫంగల్ చికిత్స అందించినప్పటికీ మరణాల రేటు 50 శాతానికి పైగా ఉంటోందని పేర్కొన్నారు. ఇది బహుళ ఔషధాలను తట్టుకునే శక్తిని కలిగి ఉండటం వైద్యులను కలవరపెడుతోంది. కాండిడా ఆరిస్ మానవ చర్మంపై ఎక్కువ కాలం జీవించి ఉండగలదని, అక్కడి నుంచి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుందని నిపుణులు వివరించారు. ఇది ఈస్ట్ నుంచి ఫిలమెంట్‌గా రూపం మార్చుకోవడం, కణాల సమూహాలను ఏర్పరచుకోవడం వంటి కణ స్థాయి వ్యూహాలతో మనుగడ సాగిస్తోందని 'మైక్రోబయాలజీ అండ్ మాలిక్యులర్ బయాలజీ రివ్యూస్' జర్నల్‌లో ప్రచురితమైన నివేదిక పేర్కొంది. చర్మంపై, అలాగే నిర్జీవ ప్రదేశాలపై కూడా ఇది గమ్ లాగా అతుక్కుపోతుందని తెలిపారు. దీనివల్ల ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి ఇతరులకు ఈ ఫంగస్ సులభంగా వ్యాపించే ముప్పు ఉందని హెచ్చరించారు. మరోవైపు, సాధారణ ల్యాబ్ పరీక్షల్లో ఈ ఫంగస్‌ను గుర్తించడం కష్టమని, తరచుగా దీనిని వేరే ఈస్ట్‌గా పొరబడే అవకాశం ఉందని, దీనివల్ల చికిత్స ఆలస్యమవుతోందని పరిశోధకులు వివరించారు. ఈ విపత్తును ఎదుర్కోవడానికి కొత్త రకం యాంటీ ఫంగల్ మందులు, మెరుగైన వ్యాక్సిన్లు, అధునాతన డయాగ్నస్టిక్ పరీక్షలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.

## ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన జగన్

అమరావతి : కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిని వైసీపీ అధినేత జగన్ సోమవారం నాడు పరామర్శించారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో విరూపాక్షి రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ క్రమంలో, ఆయనకు జగన్ ఫోన్ చేసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రభుత్వం తుది నోటిఫికేషన్

అమరావతి, డిసెంబరు 30 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను ఇవాళ(మంగళవారం) విడుదల చేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలను ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఇక రాష్ట్రంలో 5 కొత్త రెవెన్యూ డివిజన్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపింది. దీనివల్ల రాష్ట్రంలోని రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల్లో మార్పులు జరిగాయి. కొత్త జిల్లాల ఏర్పాటుతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. ఈ మార్పులు రేపటి(బుధవారం) నుంచి అమల్లోకి రానున్నాయి. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చింది. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలక మార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం, పెనుగొండను వాసవీ పెనుగొండుగా మార్చడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో కూటమి సర్కార్ చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్‌తో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్చడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది.

## మే 4 నుంచి తెలంగాణ ఈఏపీసెట్

4, 5 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు, మే 9వ తేదీ నుంచి 11 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. మే 12 వ తేదీన బీఈడీలో ప్రవేశాల కోసం ఎడ్?సెట్, మే 13, 14 తేదీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీజీఐసెట్ పరీక్షని షెడ్యూల్ చేస్తూ ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. ఇక మే 15న బీఈ, బీటెక్, బీ ఫార్మా కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ద్వారా వచ్చే వారి కోసం టీజీఈసెట్, మే 18న ఎల్ఎల్?బీ, ఎల్ఎల్ఎం కోర్సుల కోసం టీజీ లాసెట్, పీజీఎల్ సెట్ పరీక్షలు ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మా, ఎంఆర్క్, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 28 నుంచి 31 వరకు పీజీ ఈసెట్, మే 31 నుంచి జూన్ 3వ తేదీ వరకు పీఈసెట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది.

## అసెంబ్లీ, మండలిలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమించిన కేసీఆర్

పార్టీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను కేసీఆర్ నియమించారు. అలాగే, శాసన మండలిలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిలకు బాధ్యతలు అప్పగించారు. మండలిలో పార్టీ విప్‌గా దేశపతి శ్రీనివాస్‌ను ఎంపిక చేశారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో, ఉభయ సభల్లో పార్టీ వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## సంక్రాంతి ముంగిట హైదరాబాద్ విజయవాడ హైవేపై ట్రాఫిక్ కష్టాలు ఉండకూడదు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల ప్రజలకు అతిపెద్ద పండుగైన సంక్రాంతి సమీపిస్తున్న వేళ, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా పండుగ సమయంలో అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్%-%విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జనవరి 8వ తేదీ నుంచే హైవేలపై వాహన రద్దీ గణనీయంగా పెరిగే అవకాశముందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు సురక్షితంగా, సజావుగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో హైవేలపై మరమ్మతులు లేదా ఇతర కారణాలతో లేన్‌లను మూసివేసే పనులను పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. వాహనాల రాకపోకలకు అన్ని లేన్‌లు అందుబాటులో ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ జామ్‌లను నివారించేందుకు కీలకమైన ప్రాంతాల్లో, జంక్షన్ల వద్ద అదనపు ట్రాఫిక్ పోలీసులను మోహరించాలని మంత్రి ఆదేశించారు. అలాగే, ప్రయాణికులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేలా సైన్ బోర్డులు, రాత్రి వేళల్లో కనిపించేలా హై విజిబిలిటీ బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు సంతోషంగా పండుగను జరుపుకునేలా, వారి ప్రయాణం సాఫీగా సాగేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో పనిచేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## దుర్గం చెరువు కబ్జా ఎలా జరిగిందో శాటిలైట్ చిత్రాలు విడుదల చేసిన హైడ్రా

ఢిల్లీ : చారిత్రక దుర్గం చెరువును కబ్జాదారులు ఎలా కబళించారో కళ్లకు కట్టే సాక్ష్యాలను హైడ్రా బయటపెట్టింది. ఒకప్పుడు 160 ఎకరాల విస్తీర్ణంతో అలరారిన ఈ చెరువు, నేడు 116 ఎకరాలకు ఎలా కుంచించుకుపోయిందో వివరిస్తూ 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్' (%చీ=ాజ%) సహకారంతో శాటిలైట్ చిత్రాలను విడుదల చేసింది. దశాబ్దాలుగా సాగిన ఈ ఆక్రమణల పర్వాన్ని ఈ చిత్రాలు స్పష్టంగా బట్టబయలు చేస్తున్నాయి. గోల్కొండ కోట నివాసులకు దాహార్తిని తీర్చిన ఈ 'సీక్రెట్ లేక్'.. నేడు కబ్జాల చెరలో చిక్కుకుంది. హైడ్రా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 1976 నాటికే దుర్గం చెరువులో 29 ఎకరాలు కబ్జాకు గురై 131.66 ఎకరాలకు తగ్గింది. ఆ తర్వాత 1995 వరకు సురక్షితంగా ఉన్నప్పటికీ, 1995 నుంచి 2000 మధ్య మరో 10 ఎకరాలు అన్యాక్రాంతమై 121 ఎకరాలకు పడిపోయింది. 2000 సంవత్సరం నుంచి నేటి వరకు మరో 5 ఎకరాలు కబ్జా కోరల్లోకి వెళ్లినట్లు శాటిలైట్ చిత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

## రోడ్లపై చెత్త, గుంతా రెండూ కనిపించొద్దు..

మొదటి పేజీ తరువాయి

మహిళల భద్రత బాలల సంరక్షణపై ఒక నిమిషం చలనచిత్రోత్సవం

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి..

“రాష్ట్రం మొత్తం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలనే తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. హైదరాబాద్ నగర పరిపాలన పట్టాలెక్కించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రధానంగా నగరంలో చెత్త నిర్వహణ అత్యంత సంక్లిష్టమైన సమస్య. ఈ సమస్యపై జోనల్ కమిషనర్లు తమ పరిధిలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చెత్త నిర్వహణతో పాటు జోన్ల వారీగా ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత జోనల్ కమిషనర్లదే. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిందే. నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. దశల వారీగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి నగరాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

మహిళలపై పెరిగిన దాడులు.. 509 మంది మావోయిస్టులు లొంగుబాటు.. రాష్ట్ర పోలీస్ శాఖ వార్షిక వివరాలు ఇవే

ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు..

నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. రోడ్లపై ఎక్కడా చెత్త కనిపించడానికి వీల్లేదు. అలాగే రోడ్లపై గుంతలు కనిపించొద్దు. ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలి. ఎక్కడ సమస్య తలెత్తినా పరిష్కరించేందుకు టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే ఫిర్యాదులపై వీలయినంత తొందరగా స్పందించాలి. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి. కోర్-అర్బన్ ఏరియాలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు తీసుకురావాలని నిర్ణయించాం. నగరంలో కాలుష్య నియంత్రణకు అవసరమైన పూర్తిస్థాయి ప్రక్షాళన తీసుకుంటున్నాం.

తెలంగాణలో పలువురు ఐఏఎస్‌ల బదిలీలు

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

ప్రజలకు ముఖ్యంగా జనన మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీ విషయంలో ఎలాంటి లోటుపాట్లు జరక్కుండా, ఇబ్బందులు కలగకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, అపార్ట్‌మెంట్ అసోసియేషన్‌లతో అనుసంధానం ఉండేలా కమ్యూనికేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి. హైడ్రా జీహెచ్ఎంసీ , వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలి. నగరంలో వీధి దీపాలు సరిపడా ఉండేలా చూసుకోవాలి. కోర్ అర్బన్ ఏరియాలో ఆయా విభాగాల అధికారులను సమన్వయం చేసే బాధ్యత స్పెషల్ సీఎస్ చూసుకుంటారు. అందరూ కలిసి పనిచేస్తేనే నగర భవిష్యత్తు బాగుంటుంది..” అని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఖలీదా జియా మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం

మొదటి పేజీ తరువాయి

ఖలీదా జియా లేనిలోటును ధైర్యంతో అధిగమించే శక్తిసామర్థ్యాలను ఆమె కుటుంబానికి ఇవ్వాలని ఎక్స్ వేదికగా ప్రధాని దేవున్ని ప్రార్థించారు. బంగ్లా తొలి మహిళా ప్రధాని తన మాతృభూమి అభివృద్ధి కోసం, భారత్- బంగ్లా మధ్య సంబంధాల కోసం ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2015లో ఖలీదా జియాను కలిసిన నాటి ఫొటోలను మోదీ ట్వీట్?కు జత చేశారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సైతం ఖలీదా జియా మృతిపై విచారం వ్యక్తం చేశారు. “ఖలీదా జియా మృతి చెందారని తెలిసి నేను చాలా బాధపడ్డాను. ఆమె కుటుంబానికి, బంగ్లాదేశ్ ప్రజలందరికీ మా ప్రగాఢ సానుభూతి. ఈ నష్టాన్ని భరించే శక్తిని దేవుడు ఆమె కుటుంబానికి ప్రసాదించాలని కోరుకుంటున్నా. బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆ దేశ అభివృద్ధికి, రెండు దేశాల సంబంధాల బలోపేతానికి ఆమె చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది. 2015లో ఢాకాలో ఆమెతో జరిగిన ఆత్మీయ సమావేశం ఇప్పటికీ గుర్తుంది. ఆమె దూరదృష్టి, వారసత్వం రెండు దేశాల సంబంధాలకు భవిష్యత్తులో కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశిస్తున్నాం. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలి”

- ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్

పాకిస్థాన్, చైనా సంతాపం

బేగం ఖలేదా జియా మృతిపై పాకిస్థాన్, చైనా దేశాలు సైతం తీవ్ర సంతాపం ప్రకటించాయి. బంగ్లాదేశ్ ప్రజాస్వామ్య రాజకీయాల్లో ఆమె కీలక పాత్ర పోషించారని, ఆమె రాజకీయ లెగసీ చిరస్థాయిగా నిలిచిపోతుందని ఇరు దేశాధినేతలు కొనియాడారు. ఖలేదా జియా జీవితం మొత్తం బంగ్లాదేశ్‌కు అంకితం చేశారని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఆమెను పాకిస్తాన్‌కు అంకితభావం గల స్నేహితురాలిగా ఆయన అభివర్ణించారు. చైనా ప్రభుత్వం కూడా ఖలేదా జియా మృతిపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. చైనా బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేయడంలో ఆమె పాత్ర కీలకమని ప్రశంసించింది. ఖలేదా జియా కుమారుడు, బీఎన్?పీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారిక్ రెహమాన్?కు బంగ్లాదేశ్‌లోని చైనా రాయబారి యావో వెన్ సంతాప లేఖను అందజేశారు. బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రలో ఆమెది కీలకమైన అధ్యాయంగా చెప్పుకొచ్చారు. చైనా ప్రధాని లి చియాంగ్, విదేశాంగ మంత్రి వాంగ్ యీ కూడా బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ ముహమ్మద్ యూనస్, విదేశాంగ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహీద్ హుస్సేన్లకు విడివిడిగా సంతాప సందేశాలు పంపినట్లు చైనా రాయబారి తెలిపారు.



బంగ్లాదేశ్ రాజకీయాలకు తీరని నష్టం: షేక్ హసీనా

బంగ్లాదేశ్ బహిష్కృత నేత, మాజీ ప్రధాని, అవామీ లీగ్ అగ్రనేత షేక్ హసీనా తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి ఖలేదా జియా మృతిపై స్పందించారు. ప్రస్తుతం భారత్?లో తలదాచుకున్న హసీనా, అవామీ లీగ్ అధికారిక ఎక్స్ ఖాతాలో సంతాప సందేశాన్ని రాసుకొచ్చారు. 'బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానిగా, ప్రజాస్వామ్య స్థాపన కోసం సాగిన పోరాటంలో ఖలేదా జియా సేవలు విశేషమైనవి. అవి ఎప్పటికీ గుర్తుండిపోతాయి' అని హసీనా పేర్కొన్నారు. ఆమె చనిపోవడం బంగ్లాదేశ్ రాజకీయాలకు, బీఎన్?పీకి తీరని నష్టంగా అభివర్ణించారు. ఖలేదా జియా కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా ఆమె కుమారుడు తారిక్ రెహమాన్?, పార్టీ నేతలు, కార్యకర్తలకు ఆమె సానుభూతి తెలిపారు. ఈ కఠిన సమయంలో అల్లాహ్ వారికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆమె ప్రార్థించారు.

## ఎన్నికల్లో లబ్ధికి బంగ్లాదేశీయుల చొరబాట్లకు మమత సహకరిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

మాకు 41శాతం ఓట్లు, 18 సీట్లు వచ్చాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా 38శాతం ఓట్లతో 77 స్థానాల్లో గెలిచాం. ఇది చాలా ఎక్కువ తేడా. కేవలం మూడు స్థానాలు గెలిచిన పార్టీ ఐదేళ్లలో ఏకంగా 77 సీట్లలో విజయం సాధించింది. కాంగ్రెస్? పుట్టిన బంగాల్?లోనే ఆ పార్టీని జీరోకు తీసుకువచ్చాం. 34 ఏళ్ల పాటు పాలించిన కమ్యూనిస్ట్? కూటమి కనీసం ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు. మేము ప్రధాన ప్రతిపక్షంగా అవతరించాం. ఇక 2026 ఎన్నికల్లో తప్పకుండా బీజేపీ భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది.”

**అమిత్ షా, కేంద్ర హోంమంత్రి**

రాజకీయ హింసలో వామపక్షాలను టీఎంసీ మించిపోయిందని అమిత్ షా ఆరోపించారు. బంగాల్ ఆర్థిక వ్యవస్థ క్షీణించిందని, పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలివెళ్తున్నాయని విమర్శించారు. “మందిర్-మసీద్? రాజకీయాలు ఎవరు చేస్తున్నారు. టీఎంసీ పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, నేతలే ఇలా చేస్తున్నారు. ఎన్నికల సమయంలో బాబ్రీ మసీద్?ను నిర్మించడం సరైందో కాదో బంగాల్? ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలి. నిరుద్యోగం, అవినీతి, మహిళ భద్రత లాంటి ఎన్నో సమస్యలు రాష్ట్రంలో ఉన్నాయి. వీటన్నింటి నుంచి టీఎంసీ తప్పించుకునేందుకు అవకాశం లేదు. ఈశాన్య సరిహద్దుల నుంచి వస్తున్న ఆక్రమణదారులను బీజేపీ అడ్డుకుంటుంది. అధికారంలోకి వచ్చాక బంగాల్‌కు పూర్వవైభవం తీసుకువస్తాం. బంగ్లాదేశ్ సరిహద్దుల్లో కంచె నిర్మాణానికి బంగాల్ ప్రభుత్వం భూమిని ఇవ్వడం లేదు. అందుకే కంచె నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోతున్నాం. ఎన్నికల్లో



లబ్ధిపొందేందుకు బంగ్లాదేశీయుల చొరబాట్లకు మమత సహకరిస్తున్నారు. బంగాల్ ప్రజలు చొరబాట్లపై ఆందోళనగా ఉన్నారు. అధికారంలోకి వచ్చాక చొరబాటుదారులను తరిమికొడతాం” అని అమిత్ షా అన్నారు. భారత్- బంగ్లాదేశ్? సరిహద్దుల్లో కంచ ఏర్పాటు విషయంపై మమతా బెనర్జీకి నేను 7లేఖలు రాశాను. గత ఆరేళ్లలో కేంద్ర హోం శాఖ కార్యదర్శికి మూడు సార్లు బంగాల్?కు వచ్చి రాష్ట్ర హోం శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. టీఎంసీ ప్రభుత్వాన్ని ఒకటే అడగుతున్నాను? కంచె ఏర్పాటు చేయడానికి భూమి ఇచ్చేందుకు మీకున్న భయం ఏంటి? ఈ అంశంపైనా మీకు బాధ్యత లేదా? లేదా ఆక్రమణదారులు రావడం మీకు కావాలా? ఇంకా ఈ ఆక్రమణదారులకు టీఎంసీ ప్రభుత్వం పత్రాలను అందిస్తోంది. మతువాలు భయపడాల్సిన అవసరం లేదు. శరణార్థులుగా బంగాల్?కు వచ్చిన వారందరూ భారత పౌరులు. మమతా బెనర్జీ సహా దేశంలో ఎవరూ మీకు హానీ తలపెట్టరు. ఇది బీజేపీ ప్రభుత్వం ప్రామిస్. బంగాల్? ప్రజలందరికీ ఒక విషయంపై హామీ ఇస్తున్నాను. ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ పథకాలన్నీ బీజేపీ ప్రభుత్వం వచ్చాకా కూడా కొనసాగుతాయి.

అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

భారత్- బంగ్లాదేశ్? సరిహద్దుల్లో కంచ ఏర్పాటు విషయంపై మమతా బెనర్జీకి నేను 7లేఖలు రాశాను. గత ఆరేళ్లలో కేంద్ర హోం శాఖ కార్యదర్శికి మూడు సార్లు బంగాల్?కు వచ్చి రాష్ట్ర హోం శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. టీఎంసీ ప్రభుత్వాన్ని ఒకటే అడగుతున్నాను? కంచె ఏర్పాటు చేయడానికి భూమి ఇచ్చేందుకు మీకున్న భయం ఏంటి? ఈ అంశంపైనా మీకు బాధ్యత లేదా? లేదా ఆక్రమణదారులు రావడం మీకు కావాలా? ఇంకా ఈ ఆక్రమణదారులకు టీఎంసీ ప్రభుత్వం పత్రాలను అందిస్తోంది. మతువాలు భయపడాల్సిన అవసరం లేదు. శరణార్థులుగా బంగాల్?కు వచ్చిన వారందరూ భారత పౌరులు. మమతా బెనర్జీ సహా దేశంలో ఎవరూ మీకు హానీ తలపెట్టరు. ఇది బీజేపీ ప్రభుత్వం ప్రామిస్. బంగాల్? ప్రజలందరికీ ఒక విషయంపై హామీ ఇస్తున్నాను. ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ పథకాలన్నీ బీజేపీ ప్రభుత్వం వచ్చాకా కూడా కొనసాగుతాయి. “దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయల అభివృద్ధి కోసం మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఒకవేళ మా ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తుంటే తమిళనాడు, తెలంగాణలో కూడా ఇలానే జరగాలి కదా? దేశంలోని ప్రతీ రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నాయి. కానీ, కేవలం బంగాల్?లోనే ఎందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి? మెట్రో గాలిలో నడవదు. దానికోసం భూమి అవసరం. ఆక్రమణలు తొలగించి భూమిని ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ విధానాలను అడ్డుకునే విధంగా వారి ఆలోచనలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లోని మెట్రోల్లో ఎందుకు ఎలాంటి సమస్యలు రావడం లేదు?” అని ప్రశ్నించారు.

## దొంగచేతికి తాళాలు ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి తీరు..

మొదటి పేజీ తరువాయి

పాత్ర దారి రేవంత్ రెడ్డి అని, కత్తి చంద్రబాబుదైనా పొడిచేది మాత్రం రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి జల ద్రోహానికి పాల్పడుతున్నాడని ఆయన ముఖ్యమంత్రినా లేక చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నాడా? అని నిలదీశాడు.

### గ్రూప్ -1 పై జనవరి 22న హైకోర్టు తీర్పు

### చెప్పినా వినకుండా మీటింగ్‌కు వెళ్లారు

బనకచర్ల విషయంలో కేంద్రం ఏర్పాటు చేసిన సీఎంల సమావేశానికి వెళ్లొద్దని రేవంత్ రెడ్డికి సూచించామని ఆ సమావేశానికి వెళ్లనని చెప్పిన ముఖ్యమంత్రి మీటింగ్‌కు వెళ్లి సంతకం చేసి వచ్చారని హరీశ్?రావు ఆరోపించారు. అపెక్స్ మీటింగ్?కు కాకుండా వేరే ఏ రకమైన సమావేశానికి హాజరు కావొద్దని మేం ఆనాడు గట్టిగా హెచ్చరించినా వినిపించుకోలేదన్నారు. మేం నిలదీస్తే, నిలబెట్టి కడిగేస్తే బనకచర్ల మీటింగ్ ఎజెండాలోనే లేదని కనుక చర్చ జరిగే ప్రసక్తే లేదని డైలాగులు చెప్పారు. కానీ అక్కడ జరిగిందేమిటో ఎజెండా ఏమిటో మేం బయట పెట్టి బట్టబయలు చేశామన్నారు. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా బనకచర్లపై చర్చ జరిగిందని, బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సుసాధ్యం చేసేందుకు కమిటీ ఏర్పాటు అయ్యిందని మీడియా ముఖంగా చెప్పారన్నారు. బనకచర్ల ముప్పును ముందుగా పసిగట్టి రణభేరి మోగించిందే బీఆర్ఎస్ పార్టీ అని నేను ముల్లుకర్ర కాదు బల్లెం పెట్టి పొడిస్తే గాని ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర లేవలేదన్నారు. ఎన్నో ప్రెస్ మీట్లు పెట్టి, ఎప్పటికప్పుడు హెచ్చరించినా ప్రభుత్వం తగిన స్థాయిలో స్పందించకపోగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాత డేట్లు వేసి లెటర్లు విడుదల చేశారని ఆరోపించారు.

దుర్గం చెరువు ఆక్రమణలకు హైడ్రా చెక్.. 5 ఎకరాల మేర కబ్జా.. శాటిలైట్ చిత్రాలు విడుదల

### ఆ ప్లాన్ వారికి ఎప్పుడో అర్థమైంది:

పేరుకు మాత్రమే ప్రాజెక్టు ఆపుతున్నాం అని ఏపీ ప్రకటించింది. కాని వాస్తవంలో అది ఆగలేదని పోలవరం నుంచి బనకచర్లలో కలపకుండా, పోలవరం నల్లమల సాగర్?కు లింకు చేశారన్నారు. గోదావరి నీళ్లు కృష్ణా ద్వారా తరలిస్తే, గోదావరి అవార్డు ప్రకారం, 45:21:14 తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు కృష్ణాలో నీటి వాటా ఇవ్వాల్సి ఉంటుంది. పోలవరం బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఈ రూల్ వర్తిస్తుంది. ఈ విధంగా కూడా తెలంగాణకు నీటి వాటా దక్కకుండా ఉండేందుకు కృష్ణాలో కలుపకుండానే, పెన్నా బేసిన్?కు గోదావరి నీటిని తరలించే పెద్ద కుట్రకు రేవంత్ రెడ్డి తెరతీశాడని



ఆరోపించారు. నిజానికి పోలవరం బనకచర్ల విషయంలో కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడో మేల్కొని కేంద్రానికి లేఖలు రాస్తే తెలంగాణ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర పోయిందన్నారు. తెలంగాణతో సహా ఏ రాష్ట్రానికి దక్కుండా చేసేందుకు గంపగుత్తగా నీళ్లు తరలించేందుకు పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుకు ఏపీ భారీ స్కెచ్ వేస్తే ఈ ప్లాన్ కర్ణాటక, మహారాష్ట్రకు అర్థం అయ్యింది కానీ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రం అర్థం కాలేదని ఆరోపించారు.

### అసెంబ్లీ, మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఖరారు

### ఏపీకి నమ్మిన బంటు రేవంత్ రెడ్డికి సలహాదారుడా?

ఢిల్లీ మీటింగ్?కు వెళ్లనని చెప్పిన రేవంత్ రెడ్డి చర్చే లేదు కమిటీ లేదన్న రేవంత్ రెడ్డి ఏపీ కమిటీ వేస్తే, రేవంత్ రెడ్డి కూడా కమిటీ వేశారని. కేంద్ర ప్రభుత్వానికి పేర్లు కూడా సూచించారని ధ్వజమెత్తారు. ఆ కమిటీని చంద్రబాబు వ్యక్తి ఆదిత్యానాథ్ దాస్?తో వేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోపిడీ దారుల ఏజెంటు, ఏపీకి నమ్మిన బంటు ఆదిత్యానాథ్ దాస్ ఇప్పుడు రేవంత్ రెడ్డికి సలహాదారుడు, తెలంగాణకు వెన్నుపోటు దారుడు ఘనత వహించిన ఈ ఆదిత్యానాథ్ దాస్ అని ధ్వజమెత్తారు. అడుగడుగునా తెలంగాణ ఆకాంక్షలకు, నీటి హక్కులకు అడ్డుపడ్డ సైంధవుడు ఎవరు? ఇదే ఆదిత్యానాథ్ దాస్ కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ నీళ్లు తెలంగాణకు దక్కకుండా ఎట్లా చేయవచ్చో ఆంధ్రా ప్రభుత్వానికి నేర్పించింది, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవడానికి ఏపీ ప్రభుత్వ పక్షాన అత్యంత శ్రద్ధగా 100కి పైగా లేఖలు సంధించిందెవరు? ఇదే ఘనత వహించిన ఆదిత్యానాథ్ దాస్ అని ఆరోపించారు. రాయలసీమ ఎత్తిపోతల పనులను ఏపీ వేగంగా పూర్తి చేసేందుకు తోడ్పాడు అందించింది ఇదే ఆదిత్యానాథ్ దాస్ అని ఏపీ ప్రభుత్వానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో రాష్ట్ర విభజన చట్టానికి ట్రిబ్యునల్ అవార్డుకు వ్యతిరేకంగా పోలవరం విస్తరణ పనులు చేపట్టి, సామర్థ్యానికి మించి గోదావరి జలాలు పోలవరం బనకచర్ల, పోలవరం నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టులకు తెరవెనుక సూత్రధారి ఆయనే అని చంద్రబాబు ఆదేశాలతోనే రేవంత్ రెడ్డి ఈ ఆదిత్యానాథ్ దాస్?ను నీటి పారుదల శాఖ సలహాదారుడిగా నియమించుకున్నారనేది స్పష్టం అన్నారు. అసలు కమిటీనే వేయొద్దంటే కమిటీ వేశారని ఆ కమిటికి ఆదిత్యానాథ్ చైర్మన్ అంటే దొంగకు తాళం ఇచ్చినట్లే కదా? అని ప్రశ్నించారు. రేవంత్ కోవర్ట్ అనడానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఉద్యమ ద్రోహి మాత్రమే కాదు, జల ద్రోహి అని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం 11.12.2025 చివరి తేదీతో టెండర్ వేస్తే, అది అయిపోయాక తెలంగాణ ప్రభుత్వం 16 తేదీ నాడు కోర్టుకు వెళ్లింది.

'టోల్ ఫ్రీ ప్రయాణానికి అనుమతి ఇవ్వండి'.. నితిన్ గడ్కరీకి మంత్రి కోమటిరెడ్డి లేఖ

### రేవంత్ రెడ్డి ఢిల్లీకి కదలాలి:


గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సీడబ్ల్యూసీ అనుమతులు జారీ చేసిందిని తెలంగాణ రాష్ట్ర అభిప్రాయం తీసుకోకుండానే సీడబ్ల్యూసీ అనుమతులు ఇవ్వడంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం, నీటి ప్రయోజనాలకు గండి పడుదుంతని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే అనుమతులు వచ్చాయని ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోరు పారేసుకోవడం తప్ప చేసేదేం లేదని ఇకనైనా తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడాలన్నారు. అసెంబ్లీలో చిల్లర ప్రసంగం కాదు.. బనకచర్ల, గోదావరి నల్లమలసాగర్ కు వ్యతిరేకం అని అసెంబ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు. సీడబ్ల్యూసీ అనుమతుల రద్దు కోరుతూ ఢిల్లీలో ధర్నా చేద్దామని రేవంత్ రెడ్డి ఢిల్లికి కదలాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్యాలెస్?లో కూర్చొని ఆంధ్రాకు, బాబుకు దాసోహం కావొద్దన్నారు.

# సంపాదకీయం

## ఊహాజనిత భయాలు ద్వంద్వ ప్రమాణాలు

విశాఖపట్నంలో గూగుల్ నిర్మించతలపెట్టిన డేటా హబ్ గురించి అక్టోబర్ 30న ప్రచురితమైన నా వ్యాసంపై నవంబర్ 19 సంచికలో గుత్తా రోహిత్ విమర్శ రాశారు. తదనంతరం డిసెంబరు 2, 16వ తేదీ సంచికల్లోనూ చర్చ కొనసాగింది. 'చైనాలో వేల సంఖ్యలో డేటా సెంటర్లు ఏమీ లేవు. అక్కడ సాధారణ డేటా సెంటర్లు 449, ఏఐ డేటా సెంటర్లు వంద దాకా ఉన్నాయి. అమెరికాలో ఏఐ డేటా సెంటర్లు పదుల సంఖ్యలోనే (20%-%30మధ్యలో) ఉన్నాయి' అంటున్నారు గుత్తారోహిత్ తన వ్యాసంలో. ఇంతకంటే అవాస్తవాలు ఏమైనా ఉంటాయా? 55 వేల మెగావాట్ల డేటా సామర్థ్యంతో అమెరికాలో డేటా సెంటర్లున్నాయి. చైనా తమ దేశంలోని ప్రైవేటు కంపెనీలకు లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు, రాయితీలు ఇచ్చి మరీ 35 వేల మెగావాట్ల డేటా సామర్థ్యంతో డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్ల సాంకేతికతలో, విస్తృతిలో ప్రపంచంలో అగ్రస్థానం కోసం నువ్వా, నేనా అన్నట్టుగా ఈ దేశాలు పోటీ పడుతున్నాయి. అయినా వీటిని తక్కువగా చూపించి విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ నిర్మాణంతో ఏదో ఉపద్రవం సంభవిస్తుందనే భావన కలుగజేయటానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారో తెలియదు. ఏఐ ఆధారిత డేటా సెంటర్లతో సహా, డేటా సెంటర్లన్నీ ఒక దేశ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగమే. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పునాదిపైనే ఆధునిక ప్రపంచం అనుసంధానమవుతుంది. అది హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, నెట్‌వర్క్ సేవల కలయిక. ఈ కలయిక డేటా ప్రవాహం కొనసాగేలా, ఆర్థిక కార్యకలాపాలు బలోపేతమయ్యేలా, డిజిటల్ సేవలు వేగంగా అందేలా చూస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ భద్రత కూడా డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగమే. ఈ సమాహారంలోని ప్రతి విభాగంపై స్వావలంబన ఉంటేనే ఏ దేశమైనా ప్రగతిపథంలో పురోగమిస్తుంది. ఈ ప్రాథమిక విషయం తెలియకపోతే చర్చ 'ఒక ఏనుగును ఆరుగురు అంధులు వర్ణించిన తీరు'గా సాగుతుంది. ప్రపంచంలో పది అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో నాలుగో స్థానంలో ఉన్న భారతదేశం... అమెరికా, చైనాల తర్వాత మూడో అతిపెద్ద డిజిటలైజ్డ్ దేశంగా ఉంది. అంతేకాకుండా కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధిపత్యం కోసం జరుగుతున్న పోటీలో భారతదేశం కూడా ఉందని ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ రిలేషన్స్ తాజా నివేదిక తెలిపింది. ప్రపంచస్థాయి ఏఐ దేశంగా ఆవిర్భవించటానికి కావలసిన పెట్టుబడుల అవసరాన్ని గుర్తు చేస్తూ, ఏఐ పరిశోధనలో భారతదేశం 11వ స్థానంలో, మౌలిక సదుపాయాలలో 16వ స్థానంలో ఉందని 'స్టేట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎకానమీ%-%2025' అనే విషయంపైన ప్రాసెస్ సెంటర్ ఫర్ ఇంటర్నెట్ అండ్ డిజిటల్ ఎకానమీ తయారు చేసిన నివేదిక వెల్లడించింది. డేటా సెంటర్ల సామర్థ్యం విషయానికే పరిమితమై చూసినప్పుడు%-% ప్రపంచ డేటాలో 20శాతం ఉత్పత్తి చేస్తున్న భారతదేశం ప్రస్తుతం ప్రపంచ డేటా సెంటర్ సామర్థ్యంలో కేవలం 3శాతం వాటాను మాత్రమే కలిగివుంది. ఒక అంచనా ప్రకారం భారతదేశంలో డేటా సెంటర్ల సంఖ్య 277, సామర్థ్యం 1500 మెగావాట్లకు అటుఇటుగా ఉంది. భారతదేశ డేటా సెంటర్ మార్కెట్‌లో ముంబై తిరుగులేని ఆధిపత్యాన్ని కలిగివుంది. దేశంలోని మొత్తం డేటా సెంటర్ సామర్థ్యంలో 52 శాతం ముంబైలో ఉంది. ఆ తరువాత 21 శాతంతో చెన్నై రెండవ స్థానంలో ఉంది. భారతదేశ సిలికాన్ వ్యాలీ అని పిలిచే బెంగళూరు, హైదరాబాద్ వంటి టెక్ హబ్‌లు ఒక్కొక్కటీ 7 శాతం వాటాను కలిగివున్నాయి. ఢిల్లీ కేవలం తొమ్మిది శాతం మాత్రమే కలిగివుండగా, పూణే, కోల్‌కతా వరుసగా ఏడు శాతం, ఆరు శాతం వాటాను కలిగివున్నాయి. ఆసియాలో అతిపెద్ద రేటింగ్%-%4 డేటా సెంటర్ కంపెనీ అయిన %జ్‌తీశ్రీూ% తన డేటా సెంటర్స్‌ను హైదరాబాద్ సమీపంలోని చందన్‌వెల్లి ఇండస్ట్రియల్ పార్క్‌లోని 40 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నది. 600 మెగావాట్లకు పైగా ఐటీ లోడ్‌కు ఇది మద్దతు ఇస్తుంది. హైపర్‌స్కేల్, ఎంటర్‌ప్రైజ్ డేటా అవసరాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుంది. %జ్‌తీశ్రీూ% డేటా సెంటర్ అధిక%-%సాంద్రత, అల్ట్రా%-%హై%-%డెన్సిటీ వర్క్‌లోడ్‌లను నిర్వహించడానికి రూపొందిన ఏఐ%-%రెడీ, ఇంటర్ కనెక్టెడ్ భవనాలను కలిగి ఉంటుంది. ఇదే కాకుండా అదానీ డేటా సెంటర్ కూడా ఇక్కడ వస్తోంది. అయినా హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ తరహాలో విద్యుత్ కొరత, నీటి ఎద్దడి వస్తుందనే విమర్శ మచ్చుకు కూడా కనపడదు. ఇదిలా ఉండగా దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యం 2030 కల్లా తొమ్మిది గిగావాట్లకి పెంచడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఐటీ పరిశ్రమల స్థాపనలో అగ్రస్థానంలో ఉన్న కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలు గూగుల్ డేటా సెంటర్ తమ రాష్ట్రాలకు రానందుకు కారాలు మిరియాలు నూరుతున్నాయి. అయినా ఇప్పటివరకు ఎటువంటి ఐటీ పరిశ్రమా లేని ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ స్థాపనపై కొందరు కత్తులు దూస్తున్నారు. రాష్ట్రంలో 13,488 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది. మరెన్నో ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. దేశంలోని డేటా సెంటర్ల సామర్థ్యంలో సగానికి మించివున్న మహారాష్ట్ర ఉత్పత్తి చేస్తున్న పునరుత్పాదక విద్యుత్తు (13,600 మెగావాట్లు)కు ఇది దాదాపు సమానం. అంతేకాకుండా మహారాష్ట్ర నేటి ఆంధ్రప్రదేశ్ కంటే జనాభాలో దాదాపు రెండున్నర రెట్లు, విస్తీర్ణంలో రెండు రెట్లు పెద్దది. కాబట్టి ఆంధ్రప్రదేశ్‌లో వస్తున్న డేటా సెంటర్లతో విద్యుత్తు సంక్షోభం వస్తుందని భయాందోళనలు రేకెత్తించటంలో అర్థం లేదు. అలాగే నీటి వినియోగంపై కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. దేశంలో 73 శాతం దాకా డేటా సెంటర్లు ఉన్న ముంబయి, చెన్నై నగరాలు నీటి కొరతతో ఉన్నాయి. డేటా సెంటర్లకు నీటి అవసరాలు గణనీయంగా ఉంటాయనేది నిజమే. కానీ నీటి వినియోగాన్ని, తద్వారా విద్యుత్తు వినియోగాన్ని తగ్గించే సాంకేతికతలైన లిక్విడ్ కూలింగ్ పద్ధతితో పాటు,

# దేశవాళీ జాతులతోనే 'పాడి' ప్రవర్ధమానం!



పాడి పశువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలు. వేల ఏళ్లుగా మన సాగు భూమి సారవంతంగా ఉండటానికి ప్రధాన కారణం- పశు ఆధారిత సేంద్రియ వ్యవసాయ విధానమే. అయితే, పశువుల్లో ఉత్పాదక శక్తి తగినంతగా పెరగక పోవడంతో పాడి పరిశ్రమ భారంగా మారుతోంది. పశుపోషణను లాభదాయకంగా మార్చడానికి ఉత్పాదకతను పెంచే చర్యలను అనుసరించాలి. ప్రపంచ పశు సంపదలో భారత దేశానిదే అగ్రస్థానం. 20వ కేంద్ర గణన ప్రకారం ప్రపంచంలోని గోజాతి పశువుల్లో దాదాపు ఇరవై శాతం (రెండో స్థానం), గేదె జాతి పశువుల్లో అరవై శాతం (మొదటి స్థానం) మన దేశంలోనే ఉన్నాయి. జాతీయ ఆదాయంలో అయిదుశాతం, వ్యవసాయ రాబడిలో 26 శాతం పశు ఆధారిత రంగాల నుంచే వస్తోంది. దాదాపు ఎనిమిది కోట్ల రైతులకు పాడి పరిశ్రమ నేరుగా ఉపాధి కల్పిస్తోంది. పశు పోషణతో లక్షల కుటుంబాలు ఎంతో కొంత ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ మహిళా సాధికారతకు పశు పోషణ ఎంతో తోడ్పడుతోంది. అయితే, నింగిని తాకుతున్న దాణా ధరలు, పెరిగిన నిర్వహణ ఖర్చులు, పోషకాలతో కూడిన మేత కొరత, పచ్చిక బయళ్ల క్షీణత, కృత్రిమ గర్భధారణ సేవల లేమి, వైద్య సేవలు అందకపోవడం వంటి సమస్యలతో పాడి పరిశ్రమను ఆర్థిక నష్టాలు చుట్టుముడుతున్నాయి.

### మంద వృద్ధికి మార్గమిది...

పాల ఉత్పత్తిలో అగ్రస్థానానికి చేరుకున్నా, మిగతా దేశాలతో పోలిస్తే మన పశువుల్లో ఉత్పాదక శక్తి తక్కువగానే ఉంది. పశుపోషణ గ్రామీణ ఆదాయ వనరు కాబట్టి మెరుగైన ఉత్పాదక శక్తి కలిగిన పశు సంతతిని అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. ఇందుకోసం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. పాల ఉత్పాదక శక్తి మనం ఎంచుకునే పశు జాతిని బట్టి ఆధారపడి ఉంటుంది. రైతులు పశువులను ఎంపిక చేసుకునే క్రమంలో వారి భౌగోళిక, వాతావరణ స్థితిగతులకు అనువైన గోవు/ గేదె జాతిని ఎంపిక చేసుకుని పోషణ చేపట్టాలి. అప్పుడే పాడి పరిశ్రమ ద్వారా ఆశించిన ఫలితాలు సాధించవచ్చు. నాటు పశువులు ఉన్న రైతులు నిరాశ పడాల్సిన అవసరం లేదు. తక్కువ ఉత్పాదక శక్తి కలిగిన పశువు నుంచి ఉత్తమ సంతతిని అభివృద్ధి చేసేందుకు కృత్రిమ గర్భధారణ పరిజ్ఞానాన్ని అనుసరించవచ్చు. మన రైతులు జీవ సాంకేతిక పరిజ్ఞాన ఫలాలను అందిపుచ్చుకోవాలి. మంచి పాలసార, మేలు జాతి లక్షణాలు కలిగిన ఆబోతుల వీర్యం ద్వారా అధిక ఉత్పాదక శక్తి ఉన్న ఉత్తమ దూడలను పొందవచ్చు. తద్వారా గర్భకోశ వ్యాధులనూ నివారించవచ్చు. ఇటీవలి కాలంలో లింగ నిర్ధారిత వీర్య, పిండ మార్పిడి జీవ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. దీనిద్వారా ఎక్కువ సంఖ్యలో ఆడ దూడల సంతతిని అభివృద్ధి చేసుకుని మందను వేగంగా పెంచుకోవచ్చు. అయితే, జన్యుపరంగా మెరుగైన జాతుల గోవులు, గేదెలు ఉన్నంత మాత్రాన అధిక పాల దిగుబడి సాధించవచ్చన్న అభిప్రాయమూ పూర్తిగా సరైంది కాదు. మెరుగైన యాజమాన్య పద్ధతులు, నిర్వహణ, పోషణ వంటి విషయాలే కీలకపాత్ర పోషిస్తాయన్న సంగతిని గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ అనుకూల భూమిలో 5శాతంలోనే పశుగ్రాసాలు సాగవుతున్నాయి. పచ్చిక బయళ్ల సాంద్రత క్షీణించిపోవడంతో పశు పోషణకు కావాల్సిన ఆహారంలో దాదాపు 50శాతం పంట అవశేషాలు, వ్యర్థాలతోనే అందుతోంది. నాణ్యమైన పశుగ్రాసాల కొరతే పశుపోషణలో ముఖ్యమైన అవరోధం. ఇటీవలి కాలంలో అధిక దిగుబడిని ఇచ్చే నేపియర్ రకం గ్రాసాలు అందుబాటులోకి వచ్చాయి. తక్కువ విస్తీర్ణంలో సాగుచేసినా, ఎక్కువ సంఖ్యలో పశుపోషణ చేపట్టే వెసులుబాటు ఇలాంటి గ్రాసాలతో కలుగుతుంది. పాడి పశువుల్లో ఉత్పాదక శక్తి ఆశించిన స్థాయిలో లేకపోవడానికి మరో ముఖ్యమైన కారణం సాంక్రమిక వ్యాధులే. తగిన జాగ్రత్తలతో కూడిన నిర్వహణతో ఈ సమస్యను అధిగమించాలి.

### ఉత్పాదకత పెరగాలంటే...

నాణ్యమైన, మెరుగైన పాల దిగుబడినిచ్చే దేశవాళీ జాతుల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలి. మన దేశవాళీ పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే గుణం ఉంది. తక్కువ నాణ్యతగల పంట వ్యర్థాల వినియోగంతోనూ సానుకూల ఫలితాలు రాబట్టవచ్చు. వీటివల్ల పోషణ, నిర్వహణ సులభమవుతుంది. సంకరజాతి ఆవులతో పోలిస్తే దేశవాళీ గోవుల్లో జీవితకాల ఉత్పాదక శక్తి ఎక్కువ. కృత్రిమ గర్భధారణ, పిండ మార్పిడి, లింగ నిర్ధారిత వీర్య ప్రక్రియ వంటి జీవ సాంకేతిక సౌకర్యాలను ఉపయోగించుకోవడం ద్వారా నాటు పశువుల నుంచి సైతం మేలైన సంతతిని పొందవచ్చు. పాడి పశువుల జీవితకాల ఉత్పాదక శక్తి వాటి పునరుత్పత్తి సామర్థ్యంపై ఆధారపడి ఉంటుంది. పునరుత్పత్తి లేనిదే పాల ఉత్పత్తి సాధ్యం కాదు. అందుకని, పునరుత్పత్తిని ప్రభావితం చేసే వివిధ అంశాలపై రైతులు అవగాహన పెంచుకోవాలి. నాణ్యమైన పశు గ్రాసాల పెంపకంతోపాటు, వాటిని సరైన మోతాదులో అందించడం ద్వారా దాణా ఖర్చులు తగ్గించుకోవచ్చు. పశువులకు వచ్చే వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి. సమయానుకూలంగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించడం ద్వారా పశువులను పలురకాల జబ్బుల నుంచి కాపాడవచ్చు. తద్వారా నష్టాల బారిన పడకుండా చూసుకోవచ్చు. రైతులు సరైన పశుజాతుల ఎంపిక, పోషణ, నిర్వహణలో మెలకువలను గ్రహించాలి. అన్నింటికీమించి పశుపోషణపై ఆసక్తి, అభిరుచిని పెంచుకుంటేనే, పాడి పరిశ్రమను లాభసాటిగా తీర్చిదిద్దుకోవచ్చు.

# ఆర్థిక సంస్కరణల పితామహుడు



రాజనీతిజ్ఞుడిగా, బహుభాషా కోవిదుడిగా, రచయితగా, అపర చాణక్యుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సంస్కరణల సృష్టికర్తగా పేరుగాంచిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు భారత ఖ్యాతిని ఇనుమడింపజేశారు. కేంద్రమంత్రి, ముఖ్యమంత్రిగానే కాకుండా, ప్రధానిగా కూడా సేవలందించిన పీవీ సరికొత్త చరిత్ర లిఖించారు. భారత్‌ను ఆర్థికమాంద్యం నుంచి తప్పించేందుకు ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన ఆయన దేశ రాజకీయాల్లో చెరగని ముద్రవేశారు. నిరాడంబరుడైన ఆయన గొప్ప రాజకీయ దురంధరుడు. తన చాణక్యనీతితో దేశాన్ని ఐదేండ్లు పాలించిన ఆయన స్థితప్రజ్ఞత గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే. పీవీ నరసింహారావు పూర్తి పేరు పాములపర్తి వెంకటనర్సింహారావు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలం లక్నేపల్లిలో సీతారామారావు, రుక్మిణి దేవి దంపతులకు 1921 జూన్ 28న ఆయన జన్మించారు. అయితే, కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామస్థులైన పాములపర్తి రంగారావు, రత్న బాయి దంపతులు ఆయనను దత్తత తీసుకున్నారు. దీంతో ఆయన పేరులో పాములపర్తి వచ్చిచేరింది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేసిన పీవీ.. డిగ్రీ చదివేందుకు ఉస్మానియా యూనివర్సిటీలో చేరారు. ఆ సమయంలో నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నందుకు ఆయన ఓయూ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత నాగ్‌పూర్ విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ పూర్తిచేశారు. బ్రిటిష్ వలసవాదానికి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన గొప్ప విప్లవకారుడు పీవీ. 1944లో వరంగల్ వేదికగా కాకతీయ పత్రికను స్థాపించిన ఆయన 1946- 1955 వరకు ఆ పత్రిక సంపాదకులుగా వ్యవహరించారు. కాకతీయ పత్రికలో ప్రచురితమైన గొల్ల రామవ్వ కథ, అబల జీవితం, నీలి రంగు పట్టుచీర, మంగయ్య అదృష్టం లాంటి రచనలు అప్పటి సామాజిక జీవనానికి అద్దం పట్టాయి. పీవీ రచించిన ఆర్తగీతికలు కూడా కాకతీయ పత్రికలో ప్రచురితమయ్యాయి. పీవీ ఆత్మ కథ 'లోపలి మనిషి'లో భారతదేశ చరిత్ర, హైదరాబాద్ సంస్థానానికి సంబంధించిన విశిష్ట అంశాలను ప్రస్తావించారు. 1952లో పీవీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలిసారి శాసనసభ ఎన్నికల్లో పోటీచేసిన ఆయనకు చేదు అనుభవం ఎదురైంది. 1957లో మంథని ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగిడారు. అపర మేధావి అయిన పీవీ 1962 తొలిసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టి జన్మభూమికి ఎనలేని సేవ చేశారు. 1969 తొలి దశ ఉద్యమం తర్వాత తెలంగాణకు చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయాల్సి వచ్చింది. దీంతో వివాదరహితుడైన పీవీని ఆ పదవి వరించింది. ఈ క్రమంలో 1971 సెప్టెంబర్ నుంచి 1973 జనవరి వరకు ఉమ్మడి ఏపీ సీఎంగా సేవలందించిన ఆయన భూ సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పీవీని తెలంగాణ పక్షపాతి అని ఆంధ్ర నాయకులు ఆరోపించినా తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఆయన ఎక్కడా తగ్గలేదు. అదే సమయంలో 'జై ఆంధ్ర' ఉద్యమం కూడా జరిగింది. ఈ పరిణామాల నేపథ్యంలో పీవీ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత సుమారు రెండు దశాబ్దాలకు 1991 జూన్ 21న దేశ ప్రధానిగా పీవీ బాధ్యతలు చేపట్టారు. ప్రధానిగా ఆయన ప్రమాణం చేసే నాటికి భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన పలు సంస్కరణలు తీసుకొచ్చి భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు. ఆర్థికవేత్త మన్మోహన్‌సింగ్‌పై పీవీ విశ్వాసముంచారు. మునిగిపోయే నావ లాంటి మైనారిటీ సర్కార్‌ను ఐదేండ్లు విజయవంతంగా నడిపిన పీవీ వినూత్న విధానాలతో కొత్త శకానికి నాంది పలికారు. భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన ఆయన తెలంగాణలో పుట్టడం మనందరికీ గర్వకారణం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహించడం, స్థానిక వ్యాపారాలను క్రమబద్ధీకరించడం, మూలధన మార్కెట్‌ను సంస్కరించడం, ద్రవ్యలోటు తగ్గించడం వంటి కార్యక్రమాలను పీవీ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. తద్వారా ఆర్థిక వ్యవస్థ పుంజుకొని దేశం ప్రగతి పథంలోకి దూసుకెళ్లింది. పీవీ అనుసరించిన సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల ఫలితంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ నిలిచింది. అందుకే పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా అభివర్ణిస్తారు. ఆర్థిక సంస్కరణలే కాకుండా పీవీ మరికొన్ని ఘనతలను సాధించారు. దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడిస్తున్న పంజాబ్ తీవ్రవాదాన్ని అణచివేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. 1998లో వాజపేయ్ ప్రభుత్వం చేపట్టిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలుపెట్టింది పీవీ సర్కారే. మానవ వనరుల శాఖకు ఆద్యుడు కూడా పీవీనే. విద్యాభివృద్ధికి పీవీ బాటలు వేశారు. ఇక దౌత్యపరంగా పీవీ సర్కార్ సరికొత్త శకానికి తెరతీసింది. ఇజ్రాయెల్‌తో సత్సంబంధాలను కొనసాగించింది. తీవ్రవాదాన్ని పాక్ ప్రోత్సహిస్తున్న విషయాన్ని బయటపెట్టి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగేలా చేసింది. ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలను కొనసాగించింది. ఇలా భారత బాగు కోసం అహర్నిశలు శ్రమించిన పీవీ కీర్తిప్రతిష్టలు ఎప్పటికీ రేవీగా నిలిచి ఉంటాయి.

# బాస మరిచిన కాంగ్రెస్.. మోసం చేసిన రోజు



2009, డిసెంబర్ 23 తెలంగాణకొక దుర్దినం. స్వరాష్ట్ర సాధనోద్యమకారుల కండ్లల్లో ఆనందం ఆవిరైన రోజు. వందల మంది యువత బలిదానాలకు కారణమైన మరణ శాసనాన్ని కాంగ్రెస్ లిఖించిన రోజు. కేంద్రం నోటి వెంట తెలంగాణ ప్రకటన వెలువడిన డిసెంబర్ 9 విజయ్ దివస్ కానీ, రెండు వారాలకే ఆ ప్రకటనను వెనక్కి తీసుకొని తెలంగాణకు వెన్నుపోటు పొడిచిన డిసెంబర్ 23 కాంగ్రెస్ ధోకా దివస్. అది నేడే. ఆరు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తొలిసారి 2009, డిసెంబర్ 9న కేంద్రం సాధికారికంగా తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేసింది. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం బహు ముఖాలుగా సాగిన పోరాటం, ఆమరణ నిరాహార దీక్ష, ముక్కోటి గొంతుకలు ఒక్కటైన విస్ఫోటనం, త్యాగాలు, బలిదానాలు ఒకటా రెండా ఎన్నో ఉద్వేగభరిత సన్నివేశాలు ఆ ప్రకటనకు నేపథ్యమై, అనివార్యమై నిలిచాయి. ఆ రోజు తెలంగాణకు పండుగ రోజు. వ్యతిరేక శక్తులకు మాత్రం కడుపు మండిన రోజు. శత్రుమూకలన్నీ ఒక్కటై కత్తులు దూసిన రోజు. డిసెంబర్ 10 తెల్లారేసరికి దృశ్యం మారిపోయింది. తెలంగాణకు అనుకూలంగా ప్రణబ్ ముఖర్జీ కమిటీకి లేఖ ఇచ్చిన ప్రతిపక్ష నేత చంద్రబాబు మడమతిప్పి, మాట తప్పి తెలంగాణ ఏర్పాటు ప్రకటనను వ్యతిరేకించారు. ఆంధ్ర ప్రజాప్రతినిధులు పదవులకు రాజీనామాలు చేశారు. అంతవరకూ తెలంగాణపై కపట ప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్, టీడీపీలు ముసుగులు తొలగించి ఒక్కటై సమైక్యాంధ్ర నినాదం పూరించాయి. విజయవాడ బంద్ జరిగింది. అంతవరకూ లేని ప్రత్యేక రాయలసీమ పోరాటం కర్నూల్‌లో ప్రారంభమైంది. కేసీఆర్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. డిసెంబర్ 11న కేంద్ర హోంశాఖ కార్యదర్శి జీకే పిళ్లై హైదరాబాద్ తెలంగాణదేనని ప్రకటించారు. ఇంకేముంది తెలంగాణ వ్యతిరేకశక్తుల కండ్లు నిప్పులు కురిశాయి. అప్పటి విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్ రాజీనామా సమర్పించారు. టీడీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ముందు ధర్నా చేశారు. తెలంగాణ ప్రకటన చేసిన చిదంబరం తమిళుడు కనుక ఆ కోపంతో కండలేరు, తెలుగు గంగ ద్వారా చెన్నై వెళ్లవలసిన తాగునీటి సరఫరా బంద్ చేశారు. మరోవైపు కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి షకీల్ అహమ్మద్ కేసీఆర్ దీక్ష వల్లే తెలంగాణ ప్రకటన చేయాల్సి వచ్చిందని అసలు కారణం వెల్లడించారు. అటు లోక్‌సభలో సమైక్య నినాదాలు మార్మోగాయి. వైఎస్సార్సీపీ నేత జగన్మోహన్ రెడ్డి సమైక్యవాదానికి జై కొట్టారు. అంతవరకు తెలంగాణకు మద్దతిస్తూ వచ్చిన చిరంజీవి సమైక్య రాష్ట్ర నినాదం ఎత్తుకొని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. సినీ నటులు మంచు మోహన్ బాబు, నందమూరి హరికృష్ణ తెలంగాణకు వ్యతిరేకంగా బహిరంగ ప్రకటనలు చేశారు. టీడీపీ నేత కోడెల శివప్రసాద్, కాంగ్రెస్ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ఆమరణ దీక్ష ప్రారంభించారు. అరెస్టయి విజయవాడ ఆసుపత్రిలో దీక్షలో ఉన్న లగడపాటి రాజగోపాల్ రాత్రికి రాత్రి తప్పించుకొని హైదరాబాద్ చేరుకొని పరిగెత్తుకుంటూ నిమ్స్ ఐసీయూ పడక మీదికి చేరుకోవడం అప్పట్లో పెను సంచలనం. వారం రోజులుగా నిరాహారదీక్షలో ఉన్న వ్యక్తి ఒలింపిక్స్ స్థాయిలో పరుగు లంకించుకోవడం డాక్టర్లకే అంతు పట్టలేదు. ఆంధ్ర ప్రాంత ఉత్తుత్తి ఉద్యమం, పక్షపాత మాధ్యమాల మాయాజాలం పలు నిఘా వ్యవస్థలు కలిగి ఉన్న కేంద్రంలోని పెద్దలకు తెలియనిది కాదు. ఆ మిషతో కమిటీలు, కమిషన్లు, ప్యాకేజీలంటూ తెలంగాణ ఏర్పాటు కాలయాపన చేస్తే సమస్య తెరమరుగవుతుందని భావించారు. కేసీఆర్ ఉద్యమ నాయకత్వ పటిమను, ప్రజల చైతన్యస్థాయిని తక్కువగా అంచనా వేసిన కేంద్రం ఆ దిశగా డిసెంబర్ 22న కొత్త రాగం ఎత్తుకున్నది. తెలంగాణ ప్రాంతానికి ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రకు పోలవరం, రాయలసీమకు పీసీసీ చీఫ్ తాయిలాలను ప్రతిపాదించింది. కేసీఆర్ దీక్ష విరమణకు రెండు రోజుల ముందు అంటే డిసెంబర్ 7న ముఖ్యమంత్రి రోశయ్య నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న అధికారపక్షం కాంగ్రెస్, ప్రతిపక్ష టీడీపీ, ప్రజారాజ్యం తెలంగాణ ఏర్పాటును ఆమోదించి తీరా కేంద్ర హోం మంత్రి చిదంబరం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేశాక ఎదురుతిరిగారు. ఎంఐఎం తప్ప, టీఆర్ఎస్ సహా మిగతా పార్టీలు తెలంగాణకు మద్దతుగా నిలిచాయి. కాంగ్రెస్, టీడీపీ 48 గంటల్లోనే స్వరం మార్చడంతో తెరవెనుక ఏదో కుట్ర జరుగుతున్నదన్న ఉద్యమకారుల అనుమానం నిజమైంది. 23న అదే చిదంబరం కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రకటన చేస్తూ తెలంగాణ ఏర్పాటు ప్రక్రియకు విస్తృత చర్చలు జరపాలంటూ, రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం లేదంటూ వాయిదా వేశారు. తెలంగాణ వ్యతిరేక సైంధవ మూకలు తెలంగాణ ఏర్పాటు జాప్యం చేయడంలో తాత్కాలిక విజయం సాధించాయి. ఆంధ్రాలో కృతక కుటిల సమైక్య ఉద్యమం ఆగిపోయింది. చిదంబరం తొలి, మలి ప్రకటనల మధ్య 14 రోజులు ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్, టీడీపీలు సిద్ధాంతాలు, వైరుధ్యాలు, వాగ్దానాలు పక్కన పెట్టి తెలంగాణ వ్యతిరేక శిబిరంలో చేతులు కలిపాయి. విజయవాడలో దీక్ష చేస్తున్న లగడపాటి రాజగోపాల్‌ను టీడీపీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి ముద్దుపెట్టి సంఘీభావం తెలపడం సంచలనం సృష్టించింది. ఇక తానొక్కడినే సమైక్య రాష్ట్ర పరిరక్షకుడినన్నట్టు చిరంజీవి వ్యవహరించారు. మంచు మనోజ్ సినిమా షూటింగ్‌ను అడ్డుకున్న సందర్భంలో ఆయన తండ్రి మోహన్‌బాబు తెలంగాణ ఉద్యమకారులను రౌడీలతో పోల్చారు. 'మీరు పది మంది ఉంటే మేం పది వేల మందిమి, హైదరాబాద్ శ్మశానం అవుతుంద'ని కేసీఆర్‌ను బెదిరించారు. దీక్ష విరమణ తర్వాత కోలుకొని డిసెంబర్ 17న తొలిసారిగా విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఉద్యమ నేత కేసీఆర్ తెలంగాణ వ్యతిరేకులపై నిప్పులు చెరిగారు. 'హైదరాబాద్ తెలంగాణలో అంతర్భాగం. హైదరాబాద్ గురించి మాట్లాడితే నాలుక కోస్తా' అని తీవ్రస్వరంతో హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం కోసం దేనికైనా, ఎంతదాకా అయినా తెగించడానికి సిద్ధమేనన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ తొందరగా పూర్తిచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, బీఎస్పీ అధినేత్రి మాయావతి వంటి జాతీయ నేతలు చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు పలికారు. ఆంధ్ర ప్రాంత సమైక్య ఉద్యమాన్ని చూసి తట్టుకోలేక ఎల్బీనగర్‌కు చెందిన న్యాయవాది దయాకర్ రెడ్డి, మెదక్ జిల్లా కొండపాకకు చెందిన కన్నబోయిన ఐలయ్య, నిజామాబాద్ జిల్లా మాకులూర్‌కు చెందిన పి.గంగాధర్ అనే కానిస్టేబుల్ బలిదానాలకు పాల్పడ్డారు. సీమాంధ్ర ప్రాంతానికి చెందిన దళిత బహుజన మేధావులు, ప్రజాస్వామ్యవాదులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సంపూర్ణంగా స్వాగతించారు. ఓ రెండు ప్రధాన పచ్చ మీడియా సంస్థలు మాత్రం సమైక్యవాద ఉద్యమాన్ని భూతద్దంలో చూపించి తెలంగాణ వాదాన్ని తెరమరుగు చేయడానికి

## ఆశా నోడల్ పర్సన్ సమీక్ష సమావేశంలో

# కీలక ఆరోగ్య అంశాలపై విస్తృత అవగాహన....




నాగర్ కర్నూల్, **ఆకాంక్ష డిసెంబర్ 30:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆశా నోడల్ పర్సన్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలు తీరుపై, 14 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమ కార్యాచరణ ప్రణాళికపై సమగ్రంగా సమీక్షించారు. అలాగే కుక్క కాటు జరిగినప్పుడు తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స, రేబిస్ వ్యాక్సినేషన్ ప్రాధాన్యతపై స్పష్టమైన సూచనలు ఇచ్చారు.మాదా%-%శిశు మరణాలు సంభవించిన సందర్భాల్లో జిల్లాకు సమర్పించవలసిన నివేదికల విధానంపై వివరించారు. గర్భవతుల చెకప్ కోసం 102 అంబులెన్స్ సేవలను తప్పని సరిగా వినియోగించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. 12 వారాల లోపు గర్భవతులకు తప్పనిసరిగా సికిల్ సెల్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని, అలాగే ఎన్‌సీడీ స్క్రీనింగ్ ద్వారా జీవనశైలి వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స అందించాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ పాల్గొని ఆశా నోడల్ పర్సన్లకు మార్గదర్శనం చేశారు.



కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, ఐ/సీ డీపీఎచ్‌ఎన్‌ఓ మంగమ్మ, ఏపీఓ నిరంజన్, ఎన్. మల్లేష్‌తో పాటు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా నోడల్ పర్సన్లు పాల్గొన్నారు. ప్రజారోగ్య సేవల నాణ్యతను మెరుగుపర్చడంలో ఆశాల పాత్ర కీలకమని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో

# జనవరి 2న స్వచ్ఛంద రక్తదాన శిబిరం...



నాగర్‌కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్ నందు 2026 జనవరి 2న ఉదయం 10 గంటలకు స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని యువత అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రతినెల ప్రసవాల కోసం వచ్చే గర్భిణులు, ఆర్థోపెడిక్ సర్జరీ రోగులు, సాధారణ శస్త్రచికిత్సలు చేయించుకునే రోగులు, రక్తహీనతతో బాధపడుతున్న రోగుల అవసరాల కోసం సుమారు 200 బ్లడ్ యూనిట్లు నిరంతరం అవసరమవుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని యువతతో పాటు రక్తదాతలు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఒక యూనిట్ రక్తాన్ని దానం చేసి మానవతా సేవలో భాగస్వాములు కావాలని కోరారు.రక్తదానం చేసిన ప్రతి దాతకు ప్రత్యేక సర్టిఫికెట్‌తో పాటు పండ్లు, జ్యూస్ అందజేస్తామని తెలిపారు. గతంలో రక్తదానం చేసిన వారు కూడా ఈ శిబిరంలో మరోసారి రక్తదానం చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.శిబిరానికి సంబంధించిన మరిన్ని వివరాల కోసం హెల్ప్‌డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరిని సెల్ నెంబర్ 90149 32408 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## బాలికల గురుకులంలో విద్యార్థినిని

# విచక్షణారహితంగా కొట్టిన వార్డెన్‌పై వేటు...



భూపాలపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 30:** భూపాలపల్లి ఎస్సీ బాలికల గురుకులంలో విద్యార్థినిని విచక్షణారహితంగా కొట్టిన వార్డెన్‌పై వేటుపడింది. డిగ్రీ విద్యార్థినిని చితకబాదిన వార్డెన్ భవానీని కలెక్టర్ సస్పెండ్ చేశారు. వార్డెన్‌పై పలు ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణ చేపట్టాలనిని ఆదేశించారు.అసలేం జరిగిందంటే.. డిగ్రీ విద్యార్థినిని వార్డెన్ చితకబాదిన వీడియో ఒకటి తాజాగా వైరల్‌గా మారింది. ఎగ్జిట్ అయి చెప్పి పోయినవ్ కదా హాస్టల్‌లో.. ఎగ్జిట్ పన్నెండింటికి అయిపోతది. మళ్లీ ఎగ్జిట్ అయిపోయే టైం హాస్టల్ ఉండాలన్న సోయి లేదా నీకు అంటూ వార్డెన్ ఓ వైపు కర్రలు, మరోవైపు చేతులతో విద్యార్థినిని చితకబాదింది. ఆ సమయంలో అక్కడే ఉన్న తోటి విద్యార్థినులు వీడియో తీశారు. గత 24న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో తాజాగా వైరల్‌గా మారింది. దీంతో వార్డెన్ తీరుపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఇదే కాకుండా ఇదే వార్డెన్ రెండు నెలల క్రితం విద్యార్థినులకు మత బోధనలు చేయించడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు ఘటనలను సీరియస్‌గా తీసుకున్న జిల్లా కలెక్టర్.. వార్డెన్ భవానీని సస్పెండ్ చేశారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా

# తెలుగు రాష్ట్రాలలో ఆధ్యాత్మిక శోభ...





హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెలుగు రాష్ట్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు వైష్ణవ ఆలయాలకు తరలివెళ్లి.. ఉత్తర ద్వార దర్శనాలు చేసుకుంటున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో తెల్లవారుజామునే ఉత్తర ద్వారాన్ని తెరిచారు. దీంతో భక్తులు పెద్ద ఎత్తున శ్రీవారిని దర్శించుకుంటున్నారు. వేములవాడలో రాజన్న ఆలయానికి అనుబంధంగా ఉన్న భీమన్న గుడిలో ఉత్తర ద్వార దర్శనాలు నిర్వహించారు..తెలంగాణలో యాదగిరిగుట్టలో ఉదయం 5.40 నిమిషాల నుంచి ఉత్తర గోపురం ద్వారా లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి అనుమతిస్తున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలోనూ ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం ప్రారంభమైంది. గరుడ వాహనంపై శ్రీరామచంద్రస్వామి, గజవాహనంపై సీతమ్మ, హనుమత్ వాహనంపై లక్ష్మణుడు దర్శనమిచ్చారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో తెల్లవారుజాము నుంచే ఉత్తర ద్వార దర్శనానికి అనుమతిస్తుండటంతో భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. కామారెడ్డి జిల్లాలో శ్రీ వేంకటేశ్వర స్వామి, వేణుగోపాల స్వామి ఆలయంలోనూ వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు క్యూ కట్టారు.

# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు....




హైదరాబాద్**ఆకాంక్ష డిసెంబర్ 30:** కొనుగోలుదారులకు శుభవార్త. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో దూసుకెళ్తున్న బంగారం వెండి ధరలకు కాస్త బ్రేక్ పడింది. గత మూడు రోజుల్లో బంగారం ధర రూ.3,850 మేర తగ్గింది. అటు వైట్ మెటల్ కూడా ఒక్క సారిగా పడిపోయింది. ఒక్కరోజే రూ.17 వేల మేర తగ్గింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,39,150కి తగ్గింది రెండు రోజుల క్రితం ఈ ధర రూ.1.43 లక్షలకు చేరిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,28,850 పలుకుతోంది. ఇక ఆకాశమే హద్దుగా దూసుకెళ్లిన వెండి ధరలు భారీగా పడిపోయాయి. కిలో వెండి ధర ఒక్కరోజే రూ.17,200 తగ్గింది. దీంతో రూ.2.50 లక్షలు దాటిన కిలో వెండి ధర.. తాజా తగ్గింపుతో రూ.2,40,800కి పడిపోయింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 8 శాతం మేర పడిపోయి 72.93 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక ఈ ఏడాది వెండి ధర దాదాపు 138 శాతం పెరిగింది. బంగారం ధర 75 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# ఓదెల మండలంలో నూతన సంవత్సర వేడుకలపై కఠిన నిఘా....

ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు...

పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరిక....

ఓదెల,**ఆకాంక్ష డిసెంబర్ 30:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండల పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ విజ్ఞప్తి చేశారు. వేడుకల పేరుతో చట్టాన్ని ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మండలంలోని కనగర్తి, కొలనూర్, గుంపుల, ఓదెల, పోత్కపల్లి గ్రామాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి స్పెషల్ టీమ్స్‌తో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్ద కాలుష్యం కలిగించడం, రోడ్లు,పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డీజేలు మరియు అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు.పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, పార్టీలు నిర్వహించడం, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడం, మహిళలను ఇబ్బంది పెట్టడం వంటి ఘటనలకు పాల్పడితే కఠిన




చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ కార్యక్రమమైనా నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించాల్సిందేనని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో వచ్చే ఫేక్ లింకులు, కాల్స్‌కు స్పందించవద్దని ప్రజలను అప్రమత్తం చేశారు.నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై స్పష్టం చేశారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికే మూసివేయాలని, మైనర్లకు మద్యం విక్రయించరాదని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి నిరంతర పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరాన్ని కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, శాంతి యుతంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని కోరుతూ, రానున్న 2026 సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పుతిన్ నివాసంపై జరిగిన డ్రోన్ల దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం...

రష్యా ఆరోపణలను ఖండించిన ఉక్రెయిన్

న్యూఢిల్లీ, **ఆకాంక్ష డిసెంబర్ 30:** రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై జరిగిన డ్రోన్ల దాడిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధ పరిస్థితుల్లో దాడులు చేయడం సహజమే కానీ.. నేరుగా అధ్యక్షుడి నివాసాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని అన్నారు. ఇలాంటి చర్యలకు ఇది సరైన సమయం కాదని వ్యాఖ్యానించారు. అమెరికా ఫ్లోరిడాలోని మార్ ఏ లాగో రిసార్ట్‌లో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ట్రంప్ భేటీ అయ్యారు. అంతకుముందు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ దాడి చేసిందనే ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. తన నివాసంపై దాడి జరిగిందని స్వయంగా పుతిన్ ఫోన్ చేసి తనకు చెప్పాడని వెల్లడించారు. ఇది చాలా చెడ్డ విషయమని, ఈ విషయంలో చాలా కోపంగా ఉన్నానని తెలిపారు. అదే సమయంలో దాడిపై అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. అసలు అటువంటి దాడే జరగకపోయే అవకాశం కూడా ఉందని.. దీనిపై పూర్తిగా నమ్మకం లేదని కూడా ఆయన వ్యాఖ్యానించారు.



**రష్యా ఆరోపణలను ఖండించిన ఉక్రెయిన్...**

పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి తెగబడిందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఆరోపించారు. మాస్కో సమీపంలోని నోవ్గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ నెల 28, 29వ తేదీల్లో ఉక్రెయిన్ 91 దీర్ఘశ్రేణి డ్రోన్లను ప్రయోగించిందని తెలిపారు. అయితే వాటన్నింటినీ రష్యా గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని పేర్కొన్నారు. ఈ ఘటనను దేశ ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు ప్రతీకారం తప్పదని హెచ్చరించారు. ప్రతీకార దాడుల కోసం ఇప్పటికే రష్యా సైన్యం టార్గెట్‌ను ఎంచుకున్నదని తెలిపారు. కాగా, రష్యా ఆరోపణలను ఉక్రెయిన్ ఖండించింది. పుతిన్ నివాసంపై దాడి చేశామన్న రష్యా వాదనలో నిజం లేదని స్పష్టం చేసింది

# క్షేమంగా ఇంటికి చేరండి..

కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకండి...

చిలుకల గూడా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి...



హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** క్షేమంగా ఇంటికి చేరండి.. కుటుంబ సభ్యులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకండి అని చిలుకల గూడా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి వాహన దారులకు విజ్ఞప్తి చేసారు.నూతన సంవస్సరం పురస్కరించుకొని ప్రత్యేకంగా నిర్వహిస్తున్న డ్రంక్ అండ్ డ్రైవ్ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో విలేకరులతో మాట్లాదారు. వాన దారులు మద్యం మత్తులో వాహనాలను నడపకూడదని హితవు పలికారు.గత సంవత్సరపు తీపి అనుభవాలను కుటుంబ సభ్యులతో ఆస్వాదిస్తూ నూతన సంవత్సరానికి శుభారంభం పలకాలని వాహనాలను కోరారు. వాన దారులు మద్యం మత్తులో వాహనాలను నడపకూడదని ఒకవేళ మద్యం మోతాదు మించి సేవిస్తే జరిగే ప్రమాదలను దృష్టి లో పెట్టుకొని ఆలోచించి క్యాబులను ఆశ్రయించాలని కోరారు. అంతే కాకుండా ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ను అధికమించకుండా ఇబ్బంది పడకుండా ఇల్లలకు చేరి తమ తమ కుటుంబ సభ్యులతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకోవాలని అన్నారు. ఈ ఒక్కరోజు పద్యం సేవించడం వల్ల జరిగే అనర్ధాలను ప్రతి ఒక్కరు అర్థం చేసుకుని తమకు సహకరించాలని ఆయన కోరారు

# వంగవీటి వారసుల రాజకీయ పోరాటాలు... !





అమరావతి,**ఆకాంక్ష డిసెంబర్ 30:** వంగవీటి రంగా బంధువులు అంతా తెరపైకి వస్తున్నారు. ఎవరికి వారు అవకాశమున్న పార్టీల్లో లేదా ప్రత్యేక వేదికలు పెట్టి తమ రాజకీయ భవిష్యత్‌ను రంగా జయంతి, వర్ధంతి సందర్భాల్లో వివాదాస్పద వ్యాఖ్యలతో తీర్చిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారు.వంగవీటి రంగా కుమారుడు రాధా ఇప్పటికే రాజకీయాల్లో ఉన్నారు. గత రెండు ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేయలేదు. కానీ ఆయన తన అనుచరులకు అందుబాటులో ఉంటున్నారు. వీలైనంత వరకూ ఆయన అందరి మనిషి అనే పేరు తెచ్చుకుంటున్నారు. వివాదాస్పద రాజకీయాలకూ దూరంగా ఉంటున్నారు. రాజకీయంగా మంచి రోజుల కోసం చూస్తున్నారు. ఇటీవల కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. టీడీపీలో ఆయనకు త్వరలో ముఖ్య పదవి లభిస్తుందన్న ప్రచారం జరుగుతోంది.తాజాగా వంగవీటి రంగా కుమార్తె ఆశాకిరణ్ తెరపైకి వచ్చారు. వంగవీటి రంగాకు కుమార్తె ఉన్నారనే చాలా మందికి తెలియదు. హఠాత్తుగా ఆమె తెరపైకి వచ్చి రాధా, రంగా మిత్రమండలిని యాక్టివేట్ చేసుకున్నారు. ఆమెను వైసీపీ తెరపైకి తెచ్చిందని ప్రచారం జరుగుతోంది. అయితే ఆ వ్యాఖ్యల్ని ఆమె ఖండించారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉంటానని చెబుతున్నారు కానీ ఏ పార్టీ అని చెప్పడం లేదు. కృష్ణా జిల్లాకు రంగా పేరు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.వీరికి తోడు చాలా కాలం నుంచి వంగవీటి నరేంద్ర అనే మరో బంధువు హడావుడి చేస్తూంటారు. కొన్నాళ్లు బీజేపీలో.. కొన్నాళ్లు వైసీపీలో ఉంటారు. యూట్యూబ్ లకు ఇంటర్వ్యూలు ఇస్తూ వంగవీటి రంగా హత్యను ఏదో ఓ పార్టీకి పూసి.. తాను ఉన్న పార్టీకి మేలు చేసి.. తన పలుకుబడి పెంచుకోవాలనుకుంటారు. ఇప్పటికీ అవే ప్రయత్నాలు చేస్తున్నారు కానీ.. గుర్తించేవారు లేరు. ముందు ముందు ఇంకెంత మంది రంగా బంధువులు వస్తారో కానీ .. ఒక రాజకీయ ఆయుధంగా ఆయనను మార్చుకుని తమ రాజకీయ భవిష్యత్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు.

## దేహారాడున్ లోజరిగిన కరాటే ఛాంపియన్

# షిప్ పోటీలలో నగర విద్యార్థుల పతకాల పంట..




హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** 9వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు దేహారాడున్ లోజరిగాయి. ఈ పోటీలకు నగరానికి చెందిన కరాటే మాస్టర్ కళ్యాణ్ గౌడ్ ఆధ్వర్యంలో బయలు దేరిన విద్యార్థులు పోటీలలో పలు పథకాలు సాధించారు. వీరిలో వినయ్ యాదవ్, ఆలోకమిశ్రా, గురుతేజ, జై వైష్ణవి, ప్రియాంక, కృతిక్రాజ్, సత్యదేవాస్, శ్లోక కార్తీక్ వివిధ విభాగల్లో 7 బంగారు, 7,వెండి, 4,కాంస్య పథకాలను గెలిచారు. మాస్టర్ కళ్యాణ్ తో పాటు కోషి మాస్టర్ సాయి యాదవ్ కూడ పాల్గొన్నారు.

# డ్రగ్స్ అక్రమ రవారణా చేస్తున్న రాకెట్ గుట్టు రట్టు....



అహ్మదాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** డ్రగ్స్ అక్రమ రవారణా చేస్తున్న డ్రగ్స్ రాకెట్‌ను అహ్మదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. అహ్మదాబాద్ శివార్లలో కారు నుంచి రూ.15 లక్షల విలువైన హైబ్రీడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ రూ.10 వేలు చెల్లించి అతడి సాయంతో కొనుగోలుదారుల వద్దకు డ్రగ్స్ తరలిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. డిసెంబర్ 31న వివిధ ఫామ్‌హౌజ్‌లలో నిర్వహించనున్న రేవ్ పార్టీల నిర్వహకులకు ఈ మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. అర్పిత్ అగర్వాల్ అనే డ్రగ్స్ సరఫరాదారు థాయిలాండ్ నుంచి హైబ్రీడ్ గంజాయిని తీసుకువచ్చి.. ఎవరికీ అనుమానం రాకుండా ఉండటానికి తన లగ్జరీ కార్లలో వీటిని అహ్మదాబాద్‌లోని పలు ప్రాంతాలకు తరలిస్తుంటాడని పోలీసులు పేర్కొన్నారు. ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేయగా.. ప్రధాన నిందితుడ్ని అగర్వాల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నయని పేర్కొన్నారు.

## జూలై 2026 వరకు కూనారం

# ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేయాలి....

ఆర్.ఓ.బీ పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి....

4 నెలల కాలంలో జడ్పీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేయాలి...

పెద్దపల్లి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...





పెద్దపల్లి, **ఆకాంక్ష డిసెంబర్ 30:** జూలై 2026 వరకు కూనారం ఆర్.ఓ.బి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి కూనారం రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ, జడ్పి కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ఆర్ అండ్ బి అధికారులకు అప్పగించాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారి కి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, జూలై 2026 నాటికి ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 2026 నాటికి అండర్ పాస్ నిర్మాణ పనులు రైల్వే శాఖ పూర్తి చేయాలని అన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జికి సంబంధించిన సర్వీస్ రోడ్డు పనులు సమాంతరంగా జరగాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ప్రహరి గోడ నిర్మాణ పనులు పూర్తి చేసి, అవసరమైన ల్యాండ్ స్కేపింగ్ పనులు చేపట్టాలని అన్నారు. అతిథి గృహం వద్ద వి.ఐ.పి లు బస చేసే సమయంలో భద్రత సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న జడ్పీ కార్యాలయం నిర్మాణ పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని, పనులలో వేగం పెంచాలని ఏప్రిల్ 2026 నాటికి జడ్పీ కార్యాలయం అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, తహసిల్దార్ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జల దోపిడీకి పాల్పడుతుంది...

ఆ అక్రమ నిర్మాణంలో సూత్రధారి చంద్రబాబు, పాత్రధారి రేవంత్‌రెడ్డి : హరీశ్‌రావు





హైదరాబాద్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జలదోపిడీకి పాల్పడుతున్నదని, ముందుగా గోదావరి బనకచర్లతో జలదోపిడీకి ప్రయత్నించిన ఆంధ్రప్రదేశ్.. నష్టనివారణ కోసం గోదావరి నల్లమల సాగర్‌కు మార్చుకుందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. నల్లమల సాగర్ అక్రమ నిర్మాణానికి సూత్రధారి చంద్రబాబు అయితే, పాత్రధారి రేవంత్ రెడ్డి అని చెప్పారు. కత్తి చంద్రబాబుదే అయినా పొడిచేది మాత్రం రేవంత్‌రెడ్డి అన్నారు.ఇవాళ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన.. రేవంత్‌రెడ్డి తీరును ఎండగట్టారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు ద్రోహం చేస్తున్నడు సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. 'అంటే ఆయన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నడా.. లేదంటే చంద్రబాబుకుగురుదక్షిణ చెల్లించుకుంటున్నడా నాకైతే అర్థమైతలేదని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నడని ఆరోపించారు. బనకచర్ల విషయంలో కూడా ఎన్నో అబద్ధాలు చెప్పిందని తెలిపారు. ఆయన మాటలకు, చేతలకు పొంతనే ఉండట్లేదని మండిపడ్డారు.

## మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి...

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి హర్షం...




జనగాం, **ఆకాంక్ష డిసెంబర్ 30:** చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఈసారి మహా జాతర నిర్వహణ 200 ఏళ్లు పాటు చెక్కుచెదరకుండా నిలిచేలా గెద్దెల శాశ్వత పునర్నిర్మాణం మేడారం అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడం పట్ల గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి హర్షం వ్యక్తం చేసారు.మొత్తం 251 కోట్లతో మేడారం సమగ్ర అభివృద్ధి గద్దెల విస్తరణకు 101 కోట్లు 4000 టన్నుల గ్రానైట్ తో గద్దెలకు ప్రాంగణ నిర్మాణం 750 మంది కోయ వంశీయుల పేర్ల పేర్లకు సంబంధించిన 7,000 పైగా శిల్పాలు 930 ఏళ్ల కొయ్యల తాళపత్ర గ్రంధాల ఆధారంగా శిల్ప రూపకల్పన 46 స్తంభాలతో 271 చ. మీ విస్తరణలో ప్రకారం 8 స్తంభాలతో వృత్తాకారం గద్దె నిర్మాణం 40 అడుగుల వెడల్పుతో 3 స్వాగత తోరణాలు 30 అడుగుల వెడల్పుతో 5 స్వాగత తోరణాలు 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం బండారి మరి వెదురు వేప ఇప్ప తదితర 12 రకాల పవిత్ర వృక్షాలు 140 రకాల ఆయుర్వేదిక్ మొక్కలు నాటుతున్నారు పూజార్ల సంఘం ఆమోదంతో అన్ని పనులు నాణ్యతలో ఎక్కడ రాజీలేదన్నారు. రోజువారి సమీక్షలు జనవరి 31 వరకు మహా జాతర కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చే అంచనా. మేడారం స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు సీతక్క ప్రభుత్వ సలహాదారుడు వేమనందరెడ్డి గార్లు ప్రత్యేక శ్రద్ధ చూపడం జరిగింది అని అన్నారు...

## జనవరి 5, 6న వ్యాపార

# అవగహన వర్క్ షాప్ నిర్వహణ...

జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తికాంత్....

పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 30:** జనవరి 5, 6న రోజులపాటు వ్యాపార అవగాహన వర్క్ షాప్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్లి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని పెద్దపల్లిలో సూక్ష్మ ,చిన్న తరహా వ్యాపారుల కోసం శీట సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ ఎంప్లాయిమెంట్ అండ్ లైవ్లీహుడ్ ఆధ్వర్యంలో జనవరి 5,6, 2026 తేదీలలో రెండు రోజుల పాటు వ్యాపార అవగాహన వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని, వర్క్ షాప్ ద్వారా పెద్దపల్లి పరిసర ప్రాంతాల సూక్ష్మ, చిన్న వ్యాపారులను శక్తివంతం చేయడం లక్ష్యంగా లాభ-నష్ట నిర్వహణ, ప్రమాద మూల్యాంకనం, బ్యాలెన్స్ షీట్ విశ్లేషణ, విక్రయ వ్యూహాలు, నగదు ప్రవాహం మెరుగుదల, మార్కెటింగ్ వంటి అంశాలపై అవగాహన అందించబడుతుందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనే వారికి పెద్దపల్లి ఎంట్రప్రెన్యూర్స్ డెవలప్మెంట్ ఫోరంలో సభ్యత్వం కూడా లభిస్తుందని,ఈ ఫోరం ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచిత హ్యాండ్ హోల్డింగ్ సహాయం, నిరంతర సామర్థ్యాభివృద్ధి. మెంటార్ షిప్, మార్కెట్ అనుసంధానాలకు సౌలభ్యం కల్పించబడుతుందని, సూక్ష్మ, చిన్న వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ,ఆసక్తిగల వ్యాపారులు తమ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ లింక్ నందు తమ వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీటీయూ జిల్లా అధ్యక్షులుగా కుల్ల రాజేందర్....




పెద్దపల్లి,**ఆకాంక్ష డిసెంబర్ 30:** తెలంగాణ టీచర్స్ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా ముత్తారం మండలం పోతారం ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న కుల్ల రాజేందర్ ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మునగాల మహిపాల్ రెడ్డి,పొలంపల్లి ఆదర్శన్ రెడ్డి మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కుల్ల రాజేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని,ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళాన్ని బలంగా వినిపించే విధంగా సంఘాన్ని ముందుకు నడిపిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు,సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్ కృషి చేస్తుందని ఆయన అన్నారు.అధ్యక్షునిగా తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులు, ఉపాధ్యాయులకు కుల్ల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## వైభవంగా రామాలయంలో

# వైకుంఠ ఏకాదశి వేడుకలు...

భక్తి శ్రద్ధలతో ఉత్తర ద్వార దర్శనం,విష్ణు సహస్ర పారాయణ పఠనం....





నాగర్ కర్నూల్,**ఆకాంక్ష డిసెంబర్ 30:** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మంగళవారం నాడు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగా తెలిపారు. రామాలయంలో తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు ఉత్తర ద్వారా పూజ నిర్వహించి, ఉత్సవ విగ్రహా లను భక్తుల కోలాటాలు భజనలు మధ్య ఆలయ ఆవరణలో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.అనంతరం స్వామి అమ్మవార్లను ఉత్తర ద్వారం ద్వారా ప్రవేశించిన అనంతరం వేద మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఇచ్చారు. శ్రీరామ మహిళా యువత ఓం శ్రీ రక్షా మహిళా సభ్యులచే కోలాటాలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేకంగా మాలాధారణ స్వీకరించిన వికాసతరంగిని సభ్యులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య విష్ణు సహస్ర పారాయణం పఠనం కమిటీ సభ్యులచే 11సార్లు విష్ణు సహస్ర పారాయణం భక్తిశ్రద్ధలతో పఠించారు. తెల్లవారుజాము నుండి ప్రదోషకాలం వరకు భక్తులు విడుదలవారీగా స్వామి వార్లను దర్శించుకున్నారు. గోదాదేవి అమ్మవారికి ప్రత్యేకంగా పాశుర పఠనం, తిరుప్పావై, సేవా కాలం, ప్రత్యేక పూజలు అర్చనలు కుంకుమార్చన, పుష్పార్చన, నిర్వహించారు. దర్శించుకున్న భక్తులకు ఆలయంలో అర్చకులు తీర్థ ప్రసాదాలు, పండ్లు ప్రత్యేకంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ ,పద్మ,విజయలక్ష్మి, గోమటం మురళీమోహన్ ఆచార్యులు, శ్రీనివాసాచార్యులు, వెంకట్రామన్ వేణుగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు అర్థం రవీందర్ ,మల్లేష్, గొల్ల రాములు, మన్యపు రెడ్డి, పోల రాణి, యాదమ్మ, హకీం సుదర్శన్, శారద, రమాదేవి,రామారావు, నిరంజన్ రఘునందన్ గౌడ్, విజయ్ కుమార్ , స్వామి, కాలనీవాసులు భక్తులు మహిళలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా

# జరుపుకోవాలి:గోదావరిఖని 2 టౌన్ సీఐ




రామగుండం క్రైమ్, **ఆకాంక్ష డిసెంబర్ 30:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు మంగళవారం సీఐ ఎన్.ప్రసాద్ రావు కీలక సూచనలు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం నిషేధమని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే మైనర్లతో పాటు వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.త్రిబుల్ రైడింగ్, అధిక శబ్దం చేసే సైలెన్సర్లతో వాహనాలు నడపడం నిషేధమని, అలాంటి వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. గుంపులుగా రోడ్లపైకి వచ్చి కేకలు వేయడం, వాహన ర్యాలీలు, డీజే సౌండ్ సిస్టమ్స్, భయాందోళన కలిగించే క్రాకర్స్ నిషేధమని తెలిపారు.సాయంత్రం నుంచి వివిధ కూడళ్లలో వాహన తనిఖీలు చేపడతామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలు రోడ్లపై కాకుండా ఇంట్లోనే కుటుంబ సభ్యులతో శాంతియుతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఓదెల మండలం బాయమ్మపల్లిలో

# మహిళలకు చీరల పంపిణీ....



ఓదెల, **ఆకాంక్ష డిసెంబర్ 30:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మహిళలందరికీ ఒకే విధమైన డ్రెస్ కోడ్ అమలులో ఉండేలా ప్రతి మహిళా సభ్యురాలికి చీరలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ముందు మహిళా సంఘ సభ్యులకు చీరల పంపిణీ ప్రారంభించగా, ఎన్నికల ప్రక్రియ కారణంగా ఆ కార్యక్రమం కొంతకాలం నిలిచిపోయింది. తాజాగా మిగిలిన మహిళా సభ్యులందరికీ కూడా చీరలను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అవసరమైతే మరిన్ని చీరలను కూడా పంపిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.తేదీ: 30 డిసెంబర్ 2025న బాయమ్మపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళా సభ్యులందరికీ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ గాలి రాజు యాదవ్, వార్డు సభ్యులు పడాల సరిత, మద్దూరి మమత, దయ్యాల సునీత, మహిళా సంఘ అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, నాయకులు పడాల రాజు పటేల్, కావటి రాజు యాదవ్, దయ్యాల తిరుపతి, మద్దూరి గంగయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రభుత్వ చర్యపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## రహదారి అభివృద్ధికి డి.ఎం.ఎఫ్.టి

# ద్వారా 3 కోట్ల 75 లక్షల నిధులు మంజూరు....



మంథని, **ఆకాంక్ష డిసెంబర్ 30:** మంథని మండలం గుమ్మనూరు గ్రామపంచాయతీలోని లక్ష్మీపూర్ నుండి కాకర్ల పల్లె మీదుగా దంతాలపల్లి వరకు బీటి రోడ్డుకు మూడు కోట్ల 75 లక్షలతో డి ఎం ఎఫ్ టి నిధులు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయడం జరిగిందని దంతాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల నరేష్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్ర పటానికి గుమ్మనూరు, దంతాలపల్లి గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. శ్రీధర్ బాబుకు జీవితాంతం రుణపడి ఉంటామని అభినందనలు తెలియజేశారు.1990 సంవత్సరంలో శ్రీపాదరావు దంతలపల్లి గ్రామాన్ని నిర్మించారని, మంథని మండలంలోనే అతి చిన్న గ్రామం దంతాలపల్లి నిరుపేదల కోసం శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేసి మాకు మళ్ళీ 3కోట్ల 75 లక్షల రూపాయలు రోడ్డు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ దంతాలపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని నరేష్, గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంథనిలో షార్ట్ ఫిల్మ్ ప్రోమో ను

# ఆవిష్కరించిన కొండేలా మారుతీ....




మంథనిరూరల్, **ఆకాంక్ష డిసెంబర్ 30:** మంథని విద్యార్థి యువత కార్యాలయంలో 31డిసెంబర్ (జీరో డే )దావత్ ను బహిస్కరించే ఉద్దేశం తో తీసిన షార్ట్ ఫిల్మ్ ను ప్రోమో ను మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి అధ్వర్యంలో ఆవిష్కరించారు. దీనిలో భాగంగా మారుతి మాట్లాడుతూ 31డిసెంబర్ రోజున సమాజం లోని యువత పార్టీలని దావత్ లని అధిక ఖర్చు తో జల్సాలు చేస్తున్నారు అలాంటి జల్సాలు దావత్ లు చేసుకోకుండా ఏదైనా ఒక మంచి పనికి ఆ ఖర్చు ను ఉపయోగించాలనే ఆలోచతో తీసిన షార్ట్ ఫిల్మ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ నారమల్ల కృష్ణ, కెమెరామెన్ ప్రొడ్యూసర్ చరణ్ రాజ్ (ఛిన్న ) నటినటులు శ్రీనివాస్ గౌడ్ పుప్పాల సతీష్ విజయ్ భాస్కర్, బొమ్మకంటి మల్లేష్ ఆకుల అజయ్ కరుణాకర్ రమేష్ పాల్గొన్నారు

# డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి,

# రవాణా వివరాలను వెల్లడించిన జి.యం.లు...






రామగిరి,**ఆకాంక్ష డిసెంబర్ 30:** డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మంగళవారం స్థానిక రామగిరి అతిథి గృహం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు.రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 6.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.34 లక్షల టన్నులు అనగా 72 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 60.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 32.59 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 54 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.20 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ డిసెంబర్ నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.27 లక్షల టన్నులు అనగా 40 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.07 లక్షల టన్నులు అనగా 110 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అలాగే డిపార్ట్మెంట్ ఓబి వెలికితీత లో ఓసి-1, 5.00 లక్షల క్యూబిక్ మీటర్ల లకు గాను 6.32 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 126 శాతం సాధించిందని, ఓసి-2 , 7.50 లక్షల క్యూబిక్ మీటర్ల లకు గాను 7.60 లక్షల క్యూబిక్ మీటర్లు సాధించి 101 శాతం సాధించిందని అన్నారు.అలాగే అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించానని, అందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కి డిసెంబర్ నెలలోనిర్దేశించిన 1.65 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. నూతన ప్యానల్ పనులను త్వరలో పూర్తి అవుతాయని,బాధ్యతాయుతంగా నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని, ఉద్యోగులు గైర్హాజరు కాకుండా విధులు నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వి.వి.సుధాకర్ రెడ్డి,ఎస్వోటు జీఎం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి ఫాంటింగ్, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ఐఈ డిజియం బి.టి.మురళి కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ 3 జీఎంను సన్మానించిన రచ్చపల్లి పాలకవర్గం....



మంథని,**ఆకాంక్ష డిసెంబర్ 30:** మంగళవారం ఆర్జీ 3 జీఎం సుధాకర్, ఓసీపీ 2 పీఓ రాజశేఖర్‌లను రచ్చపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.తమ గ్రామాభివృద్ధికి సింగరేణి సంస్థ ద్వారా సంపూర్ణ సహకారం అందించాలని రచ్చపల్లి గ్రామ సర్పంచ్ కనవేన స్వప్న శ్రీనివాస్ ఆర్జీ 3 జీఎం సుధాకర్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ సమస్యలను జీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఆనాడు సింగరేణి సంస్థ కోసం తాము సర్వం ధారపోశామని, తమకు ఏర్పాటు చేసిన ఆర్అండ్ ఆర్ కాలనీలో పలు సమస్యలు ఉన్నాయన్నారు. సూరయ్యపల్లి నుండి రచ్చ పల్లి ఆర్అండ్ఆర్ కాలనీ వెళ్ళటానికి సరైన రోడ్డు వసతి లేదని, నిత్యం రాకపోకలు సాగించే ఈ రహదారి పూర్తిగా గుంతలమయమై ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ రహదారికి డబుల్ రోడ్డు మంజూరీ చేయాలని, అలాగే కమ్యూనిటీ హాల్ లో డిన్నర్ హాల్ మంజూరు చేయాలని కోరుతూ జీఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం సృజన సదానందం, వార్డ్ మెంబెర్ గుర్రాల స్వప్న రాంమూర్తి. సింగనవే న కీర్తన కుమార్. జాగిరి భూమేష్. మాజీ వార్డ్ మెంబెర్ కొల్లూరి భాగ్య నాగరాజు. ఆశాడాపు సాయి తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న నెత్తిపై జీఎస్‌టీ బండ

పత్తి ఉత్పత్తిలో దేశంలోనే మూడో స్థానంలో ఉంది తెలంగాణ. గుజరాత్,

మహారాష్ట్ర తరువాత తెలంగాణాలోనే పత్తి ఎక్కువ ఉత్పత్తి అవుతోంది.

మోదీ ప్రభుత్వ విధానాలు బడా కార్పోరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉంటున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. టెక్స్‌టైల్ రంగమే ఇందుకు ఉదాహరణ. వస్త్రోత్పత్తిలో చిన్న పరిశ్రమలకూ అదే 5శాతం జీఎస్‌టీ వసూలు చేయడం వల్ల బడా కార్పోరేట్ కంపెనీలతో పోటీ పడలేక పోతున్నారు నేతన్నలు. దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తిలో టెక్స్‌టైల్ రంగం13 శాతం వాటా కలిగి ఉంది. ఇందులో 45 మిలీయన్లకు పైగా గ్రామీణ కార్మికులు ఉపాధి పొందుతున్నారు. సగానికి పైగా ఎంఎస్‌ఎంఈలపై అధార పడి పొట్టబోసుకుంటున్న వారే ఉన్నారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులతో బడా కార్పోరేట్ సంస్థలూ మన దేశంలో వస్త్రోత్పత్తులు కొనసాగిస్తున్నాయి. వాటితో పేద, మధ్య తరహా చేనేత, పవర్ లూమ్ పరిశ్రమలు పోటీ పడలేక చితికిల పడుతున్నాయి.

### కుటీర పరిశ్రమకు ప్రోత్సాహమేది

2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశ వ్యాప్తంగా టెక్స్‌టైల్ ద్వారా జీఎస్‌టీ రూపేణా 22 లక్షల కోట్లు వసూలు చేసినట్లు లెక్కలు చెబుతున్నాయి. కేంద్రానికి వచ్చిన ఆదాయంలో చిన్న, మధ్యతరహా వస్త్ర పరిశ్రమలకు అందిస్తోన్న ప్రోత్సాహకాలు ఎక్కడా కనబడడం లేదు. ఒకవైపు 5శాతం జీఎస్‌టీ వసూలు చేయడం.. మరోవైపు కార్పోరేట్ సంస్థ ఉత్పత్తులతో పోటీ పడలేక నేతన్నలు చితికి పోతున్నారు. చేనేత సహకార సంఘాలు, కార్మికులకు ఇన్సెంటీవ్స్, మార్కెట్ పోటీని తట్టుకునేలా శిక్షణ, ఎగ్జిబిషన్స్ లాంటివి ఏర్పాటు చేయడం లేదు. దీనివల్ల చారిత్రాత్మక చేనేత కుటీర పరిశ్రమ కుదేలౌతోంది.

### ఇక్కడి పత్తి..ఇతర రాష్ట్రాలకు..!

పత్తి ఉత్పత్తిలో దేశంలోనే మూడో స్థానంలో ఉంది తెలంగాణ. గుజరాత్, మహారాష్ట్ర తరువాత తెలంగాణాలోనే పత్తి ఎక్కువ ఉత్పత్తి అవుతోంది. అయినప్పటికీ ఇక్కడ ఆ స్థాయిలో స్పిన్నింగ్ మిల్లులు లేవు. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న పత్తిలో కేవడం 20 శాతం మాత్రమే స్థానిక జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులకు వెళ్తోంది. సిరిసిల్ల, అంతర్గాం, సిర్పూర్ కాగజ్‌నగర్..లాంటి ప్రాంతాల్లో ఎంతో నాణ్యమైన నూలు అందించిన స్పిన్నింగ్ మిల్లులు మూత పడడం పరిశ్రమ తిరోగమనానికి ఉదాహరణలుగా చెప్పవచ్చు. ప్రస్తుతం ఇక్కడి పత్తి ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తోంది. డిమాండ్ లేక పత్తి ధర పడిపోవడంతో ఇటు రైతులు నష్టపోతుండగా.. సంబంధిత పరిశ్రమలు ఏర్పడక తెలంగాణ నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగాలూ కరువయ్యాయి.

### మార్కెట్ పోటీని తట్టుకోలేక..

తెలంగాణలో యేటా సుమారు 65 బిలియన్ మీటర్ల వస్త్రోత్తి జరుగుతోంది. ప్రధానంగా చేనేత, పవర్ లూమ్ పరిశ్రమ ద్వారా వస్త్రాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఎక్కువ శాతం టెస్కో ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలకు సరఫరా అవుతున్నాయి. బహిరంగ మార్కెట్ పోటీని చేనేత వస్త్రాలు తట్టుకోలేక పోతున్నాయి. పెద్ద పెద్ద షాపింగ్ మాల్‌లా హంగులు, ప్రచార ఆర్భాటాలు పబ్లిసిటీ చేయలేక పోతున్నారు నేతన్నలు.

# ఒక్కసారిగా కుప్పకూలిన బంగారం ధరలు..
# ఏకంగా రూ.3 వేలు పతనం.. రాత్రికి రాత్రి ధమాల్



సోమవారం బంగారం ధరల్లో ఊహించని భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఉదయం ఒకలా ఉన్న ధరలు.. సాయంత్రానికి ఒకేసారి రూ.3 వేలు తగ్గాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి ఇది పెద్ద శుభవార్తగా చెప్పవచ్చు. ప్రస్తుతం బంగారం ధరలు ఎంత ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. బంగారం కొనుగోలు చేయాలనుకునేవారికి శుభవార్త. బంగారం ధరల పెరుగుదలకు ఒక్కసారిగా బ్రేక్ పడింది. గత వారంలో భారీగా పెరుగుతూ వచ్చిన గోల్డ్ రేట్లు.. ఈ వారం ఒక్కసారిగా పతనమవుతూ వస్తోన్నాయి. వేలకు వేలకు బంగారం ధర తగ్గతూ కొనుగోలుదారులకు ఉపశమనం కల్పిస్తోంది. సోవారం ఉదయం ధరలు ఒకలా ఉండగా.. సాయంత్రం కల్లా ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. న్యూ ఇయర్ వస్తున్న క్రమంలో పసడి ధరలు తగ్గుతున్నాయి. డిసెంబర్ 29న సాయంత్రం ఒక్కసారిగా బంగారం ధరల్లో భారీ మార్పులు చేటుచేసుకున్నాయి.


**ఒకేసారి రూ.3 వేలు తగ్గిన గోల్డ్**

డిసెంబర్ 29న సాయంత్రం బంగారం ధర ఉన్నట్లుండి ఒకేసారి రూ.3 వేలు తగ్గింది. సోమవారం ఉదయం తులం బంగారంపై కేవలం రూ.650 మాత్రమే తగ్గగా.. సాయంత్రానికి ఏకంగా రూ.2900 తగ్గింది. దీంతో ఇవాళ మొత్తం రూ.3170 తగ్గినట్లు అయింది. తగ్గిన తర్వాత ప్రస్తుతం హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర రూ.1,39,250గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,42,420 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధరపై నేడు సాయంత్రం రూ.2900 తగ్గడంతో ప్రస్తుతం రూ.1,27,650 వద్ద కొనసాగుతోంది.

**చెన్నైలో ఇలా..**

అటు చెన్నైలో బంగారం రేట్లు ఎక్కువగా తగ్గలేదు. చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,42,040గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,42,910 వద్ద స్థిరపడింది. అంటే నిన్నటితో పోలిస్తే కేవలం రూ.870 మాత్రమే తగ్గుముఖం పట్టింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,30,200గా ఉంది. ఆదివారం ఈ ధర రూ.1,31,000గా ఉంది. అంటే నిన్నటితో పోలిస్తే రూ.800 తగ్గిందని చెప్పవచ్చు.

# 3 పర్సెంట్ రిటైర్మెంట్ రూల్ గురించి తెలుసా?
# ఒకరి మీద ఆధార పడకుండా చేసే ఆర్థిక మంత్రం!




పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రతకు '3 శాతం రిటైర్‌మెంట్ రూల్' ఒక అద్భుతమైన మార్గం. మీ మొత్తం పదవీ విరమణ పొదుపులో మొదటి సంవత్సరంలో 3% మాత్రమే ఖర్చు చేసి, ద్రవ్యోల్బణం ప్రకారం సర్దుబాటు చేస్తారు. ఇది పొదుపులు వేగంగా తగ్గిపోకుండా కాపాడుతుంది, పెట్టుబడి వృద్ధికి అవకాశం కల్పిస్తుంది. పదవీ విరమణ తర్వాత ఆర్థికంగా బలంగా ఉండాలని చాలా మంది అనుకుంటారు. రిటైర్మెంట్ డబ్బుతో మిగతా జీవితాన్ని హ్యాపీగా లీడ్ చేయాలని భావిస్తారు. అయితే రిటైర్మెంట్ తర్వాత వచ్చే డబ్బును సరైన ప్రణాళిక లేకుండా ఖర్చు చేసి ఇబ్బందుల పాలవుతారు. అయితే రిటైర్మెంట్ తర్వాత కూడా ఆర్థికంగా భద్రతా ఉండాలంటే అది 3 పర్సెంట్ రిటైర్మెంట్ రూల్‌తోనే సాధ్యమవుతుంది. మరి ఆ అద్భుతమైన రూల్ గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..

**3 శాతం పదవీ విరమణ నియమం**

3 శాతం పదవీ విరమణ నియమం ప్రకారం మీరు పదవీ విరమణ చేసిన మొదటి సంవత్సరంలో మీ మొత్తం పదవీ విరమణ పొదుపులో 3 శాతం మాత్రమే ఖర్చు చేయాలి. ఆ తర్వాత మీ కొనుగోలు శక్తిని నిర్వహించడానికి ద్రవ్యోల్బణం ప్రకారం ఈ మొత్తాన్ని ప్రతి సంవత్సరం కొద్దిగా పెంచవచ్చు. ఉదాహరణకు మీ మొత్తం పదవీ విరమణ మూలధనం రూ.1 కోటి అని అనుకుందాం. మొదటి సంవత్సరంలో మీరు 3 శాతం అంటే రూ.3 లక్షలు విత్‌డ్రా చేసుకోవచ్చు. వచ్చే ఏడాది ద్రవ్యోల్బణం 5 శాతం వద్ద ఉంటే, మీరు దాదాపు రూ.3.15 లక్షలు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ విధంగా ఖర్చులు క్రమంగా పెరుగుతాయి, కానీ సేవింగ్స్‌పై ఎలాంటి ఒత్తిడి ఉండదు.

**3 పర్సెంట్ రూల్ ఎందుకు సురక్షితం?**

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లైఫ్ ఇన్సూరెన్స్ నివేదిక ప్రకారం ఈ నియమం అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే ఇది మీ పొదుపులు చాలా త్వరగా తగ్గిపోకుండా నిరోధిస్తుంది. తక్కువ ఉపసంహరణలు మీ డబ్బు పెట్టుబడిగా ఉండటానికి, పెరగడానికి ఎక్కువ సమయం ఇవ్వడానికి అనుమతిస్తాయి. దీనివల్ల అనేక ఇతర ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయి. మార్కెట్ హెచ్చుతగ్గులు లేదా ఊహించని ఖర్చులను ఎదుర్కోవడానికి బలమైన పరిపుష్టిని అందిస్తుంది. పదవీ విరమణ నిధి 25-30 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు కొనసాగుతుందనే నమ్మకం ఉంటుంది. ఇది కఠినమైన నియమం కాదు. అవసరమైతే మీరు మీ ఖర్చును పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు.

**అందరికీ సరైనదేనా?**

ఈ రూల్ అందరికీ సరైందేనా అంటే.. కాదు. ప్రతి వ్యక్తి అవసరాలు, పరిస్థితులు భిన్నంగా ఉంటాయి. కాబట్టి ఈ నియమానికి కొన్ని పరిమితులు ఉన్నాయి. తక్కువ ఖర్చుల కారణంగా, పదవీ విరమణ ప్రారంభ సంవత్సరాల్లో జీవనశైలి కొంచెం సరళంగా ఉండవచ్చు. ఈ నియమం చారిత్రక మార్కెట్ డేటాపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తులో రాబడి అలాగే ఉంటుందని ఎటువంటి హామీ లేదు. 40 లేదా 45 సంవత్సరాల వయస్సులో పదవీ విరమణ చేయాలనుకునే వారికి పెద్ద కార్పస్ లేదా మరింత నియంత్రణతో కూడిన ఖర్చు అవసరం.

## ఉద్యోగం మానేస్తే పీఎఫ్ వడ్డీ నిలిచిపోతుందా..?
## చాలామందికి తెలియని అసలు రూల్స్ ఇవే..



పీఎఫ్ అకౌంట్ గురించి ఇటీవల అనేక అపోహలు వినిపిస్తున్నాయి. పీఎఫ్ అకౌంట్ ఇన్ అపరేటివ్ అయితే వడ్డీ రాదని కొంతమంది అనుమానపడుతున్నారు. అలాగే ఉద్యోగం మానేసినా లేదా వేరే కంపెనీకి మారినా వడ్డీ ఆగిపోతుందని డౌట్ పడుతున్నారు. వీటికి సమాధానాలు ఇందులో చూద్దాం. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ప్రతీఒక్క ఉద్యోగికి ఈపీఎఫ్ అకౌంట్ అనేది ఉంటుంది. ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం ఏ రంగంలో పనిచేసే ఉద్యోగికైనా పీఎఫ్ అకౌంట్ తప్పనిసరి చేసింది. గిగ్ కార్మికులకు కూడా ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ సదుపాయం కల్పించాలని సూచించింది. ఇక పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి అనేక బెనిఫిట్స్ ఉన్నాయి. పీఎఫ్ అకౌంట్‌లోని బ్యాలెన్స్ నిల్వలపై కేంద్ర ప్రభుత్వం వడ్డీ ప్రకటిస్తూ ఉంటుంది. ప్రతీ ఏడాది వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. దాదాపు 9 శాతం వరకు బ్యాలెన్స్ మొత్తంపై వడ్డీ ఇస్తూ ఉంటుంది. అయితే ఉద్యోగం మానేసినా లేదా మారినా పీఎఫ్ వడ్డీ ఆగిపోతుందా? అనే అనుమానం చాలామందికి ఉంటుంది.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి..?**

ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం.. ఉద్యోగం మానేసినా లేదా వేరే ఉద్యోగం మారినా పీఎఫ్ బ్యాలెన్స్‌పై కేంద్రం ఇచ్చే వడ్డీ మాత్రం ఆగదు. మీ పీఎఫ్ బ్యాలెన్స్ ఎంత ఉంటే.. అంత మొత్తంపై యథావిధిగా వడ్డీ జమ అవుతూ ఉంటుంది. మీరు పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తం విత్ డ్రా చేసుకునేవరకు వడ్డీ కొనసాగుతూ ఉంటుంది. పీఎఫ్ బ్యాలెన్స్ విత్ డ్రా చేసుకోకపోతే 58 ఏళ్లు నిండేంతవరకు వడ్డీ కొనసాగుతూ ఉంటుంది. ఒకవేళ పీఎఫ్ అకౌంట్‌కు మూడేళ్ల పాటు ఎలాంటి కాంట్రిబ్యూషన్స్‌ను జరగకపోతే అకౌంట్ ఇన్ అపరేటివ్ అయ్యే ఛాన్స్ ఉంది. అలా అయినా మీకు వడ్డీ మాత్రం జమ అవుతుంది.

**వడ్డీ ఎంత..?**

ప్రతీ ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేట్లు మారుతూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు వడ్డీ రేట్లను సవరిస్తూ ఉంటుంది. తగ్గించడం లేదా పెంచడం లాంటివి చేస్తూ ఉంటుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని నిర్ణయించింది. ఇక 2025-26 సంవత్సరానికి ఇంకా వడ్డీ రేట్లు ప్రకటించలేదు. ఫిబ్రవరిలో కేంద్రం ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. ఈ సారి వడ్డీ రేటును పెంచే ఛాన్స్ ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి శుభపరిణామంగా చెప్పవచ్చు.

## మీ బ్యాంక్ అకౌంట్ పనిచేయకుండా ఇనాక్టివ్ అయిందా..? ఈ సింపుల్ పని చేస్తే క్షణాల్లోనే




ఒక ఏడాది లేదా రెండేళ్ల పాటు బ్యాంక్ అకౌంట్ నుంచి ఎలాంటి ట్రాన్సాక్షన్ చేయకపోతే ఇనాక్టివ్ అవుతుందనే విషయం మనందరికీ తెలిసే ఉంటుంది. ఇలాంటప్పుడు డెబిట్ కార్డు, ఆన్ లైన్ సేవలు కూడా బంద్ అవుతాయి. అప్పుడు మళ్లీ అకౌంట్ వాడాలంటే ఏం చేయాలంటే.. వేర్వేరు అవసరాల దృష్ట్యా ప్రస్తుత కాలంలో ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను వాడుతున్నారు. శాలరీ రీత్యా ఒక అకౌంట్, వ్యక్తిగత అవసరాల కోసం మరో అకౌంట్ వాడుతూ ఉంటారు. ఇక స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్స్ లాంటి వాటిల్లో పెట్టుబడి పెట్టేవారు అందుకోసం మరో ప్రత్యేక అకౌంట్ ఉపయోగిస్తూ ఉంటారు. ఇక వ్యాపారులు బిజినెస్ లావాదేవీల కోసం కరెంట్ అకౌంట్ లాంటివి ఉపయోగిస్తూ ఉంటారు. ఇలా వేర్వేరు అవసరాల కోసం రెండు లేదా అంతకంటే ఎక్కువ బ్యాంక్ ఖాతాలను వాడేవారి సంఖ్య ఎక్కువగా ఉంది. అవసరం లేని పరిస్థితుల్లో కొన్నిసార్లు ఒకే అకౌంట్‌ను వాడుతూ మిగతా అకౌంట్లను పట్టించుకోవడం మానేస్తారు.

**రెండేళ్లు ఉపయోగించకుండా ఉంటే..?**

రెండేళ్ల పాటు బ్యాంక్ అకౌంట్‌ను ఉపయోగించకుండా లేదా ఎలాంటి ట్రాన్సాక్షన్లు చేయకుండా ఉంటే ఆటోమేటిక్‌గా సిస్టమ్ ఇనాక్టివ్ చేస్తోంది. కొన్ని బ్యాంకులు అయితే ఒక సంవత్సరం ఎలంటి లావాదేవీలు నిర్వహించకపోతే ఇనాక్టివ్‌గా చేస్తున్నాయి. ఆ గడువులోగా అకౌంట్‌లో డబ్బులు డిపాజిట్ చేయడమో లేదా విత్ డ్రా చేయడమో, ఏటీఎం ఉపయోగించడమో లాంటి ఏదోక లావాదేవీ నిర్వహించాలి. లేకపోతే బ్యాంకులు అకౌంట్ పనిచేయకుండా ఇనాక్టివ్ లేదా డార్మాంట్ చేస్తూ ఉంటాయి. ఇలా చేస్తే మీరు అకౌంట్ నుంచి ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేరు. అలాగే డెబిట్ కార్డు కూడా పనిచేయదు. ఆన్‌లైన్ లావాదేవీలు నిలిపివేయడంతో పాటు మినిమం బ్యాలెన్స్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

**అకౌంట్ ఇనాక్టివ్ అయితే ఏం చేయాలి..?**

అకౌంట్ ఇనాక్టివ్ అయినంత మాత్రాన మీ అకౌంట్ ఎక్కడికి పోదు. మీ అకౌంట్లోని డబ్బులు కూడా అలాగే ఉంటాయి. మీరు బ్యాంక్ బ్రాంచ్‌కు వెళ్లి ఆధార్, పాన్ లేదా ఏదైనా గుర్తింపు ధృవీకరణ పత్రం చూపించి ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇలా చేయగానే మీ అకౌంట్ వెంటనే యాక్టివ్ అవుతుంది. ఆ తర్వాత మీరు ఎప్పటిలాగే బ్యాంక్ అకౌంట్‌ను ఉపయోగించుకోవచ్చు. అందులో ఏమైనా డబ్బులు ఉన్నా విత్ డ్రా చేసుకోవచ్చు.

## మీ సొంతింటి కలను నిజం చేసే బ్యాంకులు..!
## తక్కువ వడ్డీకే హోమ్ లోన్ ఇస్తున్న బ్యాంకుల లిస్ట్ ఇదే..






భారతదేశంలో సొంత ఇల్లు కలిగి ఉండటం అనేది ఒక విజయంగా పరిగణించబడుతుంది. గృహ రుణాలు ఈ ఆకాంక్షను నెరవేర్చడంలో కీలకం. వడ్డీ రేట్లు, రుణ మొత్తం, క్రెడిట్ స్కోర్ ఆధారంగా మారుతాయి. భారతీయ గృహ ఫైనాన్సింగ్ పారదర్శకత, రుణగ్రహీతల రక్షణపై దృష్టి సారించి, మరింత పరిణతి చెందిన దశలోకి ప్రవేశిస్తోంది. ం సొంత ఇల్లు లేదా ఫ్లాట్ కొనడం అంటే మన దేశంలో దాన్నో సక్సెస్‌గా భావిస్తారు. కెరీర్ ప్రారంభ దశలోనే ఇల్లు సొంతం చేసుకోవాలనే కోరిక ఎక్కువ మంది భారతీయ పౌరుల్లో పెరుగుతోంది, వ్యక్తులు, కుటుంబాలు నివాస ఆస్తులలో పెట్టుబడి పెట్టడానికి చురుకుగా చూస్తున్నారు. వాటి స్థోమత, లభ్యత, వశ్యత కారణంగా వినియోగదారులు ఇల్లు లేదా ఫ్లాట్ సొంతం చేసుకోవాలనే వారి ఆకాంక్షను నెరవేర్చుకోవడానికి గృహ రుణాలు ఒక ప్రసిద్ధ, ముఖ్యమైన సాధనంగా మారాయి. గృహ రుణంలో పరిగణించవలసిన ప్రధాన అంశం వడ్డీ రేటు. వివిధ రుణదాతలు గృహ రుణాలపై మొత్తం, పరిపక్వత, క్రెడిట్ స్కోరు, రెపో రేటు ఆధారంగా వేర్వేరు వడ్డీ రేట్లను అందిస్తారు. భారతదేశంలో గృహ ఫైనాన్సింగ్ మరింత పరిణతి చెందిన, బాధ్యతాయుతమైన దశలోకి కదులుతోందని, వేగవంతమైన వృద్ధిపై మునుపటి దృష్టి నుండి దూరంగా మారుతోందని %దీూూ×జ% హోూమ్ లోన్ %జజుూ% అండ్ సహ వ్యవస్థాపకుడు అతుల్ మోంగా అన్నారు. ఈ రంగం ఇప్పుడు పారదర్శకత, బలమైన పాలన, రుణగ్రహీతల రక్షణపై నిర్మించబడిన క్రమశిక్షణ కలిగిన పర్యావరణ వ్యవస్థగా అభివృద్ధి చెందుతోందని మోంగా అన్నారు. హౌసింగ్ ఫైనాన్స్‌లో స్థిరమైన వృద్ధికి ఈ మార్పు సకాలంలో అవసరమని ఆయన పేర్కొన్నారు.

## అదిరిపోయే న్యూస్.. గంటల్లోనే రూ.20 వేలకు పైగా తగ్గిన వెండి ధర.. అసలు కారణం ఏంటంటే..?




బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు అనూహ్యంగా పడిపోయాయి. కేవలం కొన్ని గంటల్లో కిలో వెండి రూ.21,000 క్షీణించి ఇన్వెస్టర్లను షాక్‌కు గురిచేసింది. ఇన్ని రోజులు ఇన్వెస్టర్లకు లాభాలు ఇచ్చిన వెండి ఒక్కసారిగా ఎందుకు పడిపోయింది. దానికి గల కారణాలు ఏంటీ..? అన్నది ఇప్పుడు తెలుసుకుందాం.. అస్థిరతకు మారుపేరుగా మారిన బులియన్ మార్కెట్‌లో సంచలనం నమోదైంది. గత కొంతకాలంగా రికార్డు స్థాయిల్లో దూసుకుపోతున్న వెండి ధరలు అకస్మాత్తుగా కుప్పకూలాయి. కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే కిలో వెండి ధర ఏకంగా రూ.21,000 మేర క్షీణించడంతో ఇన్వెస్టర్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో సోమవారం మధ్యాహ్నం సెషన్‌లో వెండి ఫ్యూచర్స్ భారీగా పతనమయ్యాయి. గత సెషన్‌లో కిలో వెండి ధర రూ.2,54,174 వద్ద ట్రేడ్ అయింది. అయితే లాభాల స్వీకరణ దెబ్బకు ధర ఒక్కసారిగా రూ.2,33,120 కనిష్టానికి పడిపోయింది. అత్యంత గరిష్ట స్థాయిలను తాకిన వెంటనే వ్యాపారులు లాభాలను వెనక్కి తీసుకోవడం ప్రారంభించడంతో మార్కెట్ ఈ స్థాయి పతనాన్ని చూసింది.

**అంతర్జాతీయ మార్కెట్ ఒత్తిడి**

ప్రపంచ మార్కెట్‌లో కూడా వెండి అస్థిరంగా మారింది. తొలిసారిగా ఔన్సుకు 80 డాలర్ల మార్కును తాకినప్పటికీ, ఆ స్థాయిని ఎక్కువసేపు నిలబెట్టుకోలేకపోయింది. అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం దిశగా సానుకూల సంకేతాలు రావడం వెండి ధరలపై తీవ్ర ప్రభావం చూపింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో సురక్షిత పెట్టుబడిగా ఉన్న వెండికి డిమాండ్ తగ్గింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు ధర 75 డాలర్ల కంటే దిగువకు పడిపోయింది.

**భవిష్యత్తులో ధరలు ఎలా ఉండబోతున్నాయి?**

ప్రస్తుతం ధరలు తగ్గినప్పటికీ దీర్ఘకాలంలో వెండి మెరిసే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో రూ. 2,75,000 చేరుకోవచ్చనే అంచనాలు ఉన్నాయి. జనవరి 1, 2026 నుండి చైనా విధించబోయే ఎగుమతి ఆంక్షలు వెండి సరఫరాపై ప్రభావం చూపుతాయి. వడ్డీ రేట్ల తగ్గింపు సంకేతాలు బంగారం, వెండి ధరలకు బలాన్ని ఇవ్వవచ్చు. గ్లోబల్ ట్రేడ్ వార్స్ మళ్లీ మొదలైతే లోహాల ధరలు పెరిగే ఛాన్స్ ఉంది. బంగారం, వెండి ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు కనిపిస్తున్నందున, పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాలని, నిపుణుల సలహాతోనే ముందడుగు వేయాలని మార్కెట్ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## స్టాక్ మార్కెట్లో దిగ్గజాలను ఓడిస్తున్న పతంజలి.. ఐదేళ్లలో ఎంత సంపాదించిందంటే..




మార్కెట్లో పతంజలి తనదైన శైలిలో దూసుకుపోతోంది. తన వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకుంటూ లాభాలను గడిస్తోంది. పతంజలి ఫుడ్స్ స్టాక్ మార్కెట్లో ప్రవేశించినప్పటి నుంచి తన పెట్టుబడిదారులకు మంచి లాభాలను అందిస్తోంది. గత ఐదు సంవత్సరాలలో చూసి భారీగా సంపాదించుకుంది.. పతంజలి ఫుడ్స్ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించినప్పటి నుండి ఇది పెట్టుబడిదారులకు 55% కంటే ఎక్కువ రాబడిని అందించింది. ఈ సంఖ్య గత ఐదు సంవత్సరాలను సూచిస్తుంది. గమనించదగ్గ విషయం ఏమిటంటే హిందూస్తాన్ యూనిలీవర్, నెస్లే, డాబర్‌తో సహా దేశంలోని ప్రముఖ కంపెనీలు కూడా అలాంటి రాబడిని అందించలేకపోయాయి. %ఎఖూ%, డాబర్ ఇండియా పెట్టుబడిదారులకు ప్రతికూల రాబడిని అందించగా, నెస్లే ఇండియా ఐదు సంవత్సరాలలో 39% కంటే ఎక్కువ రాబడిని అందించింది. అయితే పతంజలి మాత్ర తన వ్యాపారాన్ని గణనీయంగా విస్తరించింది. పతంజలి ఫుడ్స్ షేర్లు రాబోయే రోజుల్లో మరిన్ని లాభాలను చూడవచ్చు. గత ఐదు సంవత్సరాలలో దేశంలోని ప్రముఖ %ఖీవీజ+% కంపెనీలతో పోలిస్తే స్టాక్ మార్కెట్ ఎలా పనిచేసిందో కూడా తెలుసుకుందాం..

**పతంజలి 5 సంవత్సరాల రాబడి:**

గత ఐదు సంవత్సరాలలో పతంజలి ఫుడ్స్ స్టాక్ పెద్ద కంపెనీలతో పోలిస్తే పెట్టుబడిదారులకు గణనీయమైన రాబడిని అందించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ఆధారంగా, పతంజలి ఫుడ్స్ స్టాక్ పెట్టుబడిదారులకు సుమారు 57% రాబడిని అందించింది. ఐదు సంవత్సరాల క్రితం కంపెనీ స్టాక్ సుమారు రూ.347 వద్ద ట్రేడవుతోంది. అప్పటి నుండి కంపెనీ స్టాక్ రూ.197 కంటే ఎక్కువ లాభపడింది. ప్రస్తుతం కంపెనీ స్టాక్ రూ.544.10 వద్ద ట్రేడవుతోంది. ఇది 52 వారాల కనిష్ట స్థాయి రూ.521 కంటే మెరుగ్గా ఉంది. రాబోయే రోజుల్లో పతంజలి స్టాక్ మరిన్ని లాభాలను చూడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**హిందూస్తాన్ యూనిలీవర్ షేర్లు పతనం:**

మరోవైపు దేశంలో అతిపెద్ద కంపెనీ అయిన హిందూస్తాన్ యూనిలీవర్ షేర్లు గత ఐదు సంవత్సరాలుగా క్షీణించాయి. గత ఐదు సంవత్సరాలుగా లో కంపెనీ స్టాక్ 4% కంటే ఎక్కువ తగ్గిందని డేటా చూపిస్తుంది. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలుగా కంపెనీ స్టాక్ రూ.2,100 నుండి రూ.2,200 పరిధిలో ట్రేడవుతోంది. సెప్టెంబర్ 2024లో కంపెనీ స్టాక్ రూ.2,900 మార్కును అధిగమించింది. కానీ అప్పటి నుండి తగ్గింది.


**డాబర్ షేర్లు కూడా నష్టాలను చవిచూశాయి:**

మరోవైపు డాబర్ స్టాక్ కూడా పెట్టుబడిదారులకు నష్టాలను తెచ్చిపెట్టింది. గత ఐదు సంవత్సరాలలో కంపెనీ షేర్లు 8 శాతానికి పైగా క్షీణించాయి. డేటాను పరిశీలిస్తే కంపెనీ స్టాక్ ప్రస్తుతం 8 శాతం తగ్గి రూ.490.10 వద్ద ట్రేడవుతోంది. 2024 సెప్టెంబర్‌లో కంపెనీ స్టాక్ రూ.670 వద్ద గరిష్ట స్థాయికి చేరుకోగా, అప్పటి నుండి గణనీయమైన క్షీణత కనిపించింది. ముఖ్యంగా ఐదు సంవత్సరాల క్రితం కంపెనీ షేర్లు రూ.534 కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి.

# వ్యర్థజలాలతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి..

## అధునాతన సాంకేతికతతో అతి తక్కువ ఖర్చు కూడా!!

ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో ఉపయోగించే ప్రాసెస్‌లో భాగంగా శాస్త్రవేత్తలు ఆధునిక సాంకేతికతను ఉపయోగించారు. ఈ టెక్నిక్ ఎలక్ట్రోలైజర్ స్టెబిలిటీని 8 గంటల నుండి 300 గంటలకు పెంచింది.



హైడ్రోజన్ గ్యాస్ లేదా హైడ్రోజన్ బ్యాటరీల గురించి మనకు తెలిసిందే. ముఖ్యంగా ఈ గ్యాస్‌తో పరిశ్రమల్లో పెట్రోలియం శుద్ధి, లోహాల ట్రీట్‌మెంట్, ఎరువుల (అమ్మోనియా)ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ (వనస్పతి, డాల్డా వంటివి), హైడ్రోక్లోరిక్ యాసిడ్ తయారీకి, అలాగే రాకెట్లలో ఇంధనంగా ఇది ఉపయోగపడుతుంది. ఇక బ్యాటరీల విషయానికి వస్తే వీటిని హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్ అని కూడా పిలుస్తారు. అంటే ఇవి హైడ్రోజన్‌ను ఉపయోగించి విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి వీటిని బ్యాటరీలు లేదా గ్యాస్ సిలిండర్ల రూపంలో కార్లు, బస్సులు, ట్రక్కులు, ఫోర్క్‌లిఫ్ట్‌లు వంటి వాహనాల్లో, అలాగే భవనాలు, డేటా సెంటర్లు, బ్యాకప్ జనరేటర్లల్లో, రైళ్లు, డ్రోన్లు, స్పేస్‌క్రాఫ్ట్‌లలో ఉపయోగిస్తారు. అంటే ఇవి క్లీన్ ఎనర్జీకి చాలా ముఖ్యమైనవి. అయితే ప్రస్తుతం హైడ్రోజన్ ఉత్పత్తికి, దాని ఎనర్జీ వినియోగానికి లాంగ్ ప్రెసెస్‌తో పాటు ఖర్చు కూడా బాగానే ఉంటుంది. అయితే ఈ ఎనర్జీని గ్రీన్ ఎనర్జీగా మార్చడం ద్వారా తక్కువ ఎనర్జీని వినియోగించుకోవడంతోపాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అంటున్నారు. వీరు తక్కువ ఖర్చుతో హైడ్రోజన్ ఎనర్జీని ఎలా సద్వినియోగం చేసుకునే పద్ధతిని కనుగొన్నారు. అదేంటో చూద్దాం.

### బ్లూ హైడ్రోజన్ కంటే తక్కువ ఖర్చు

నిజానికి హైడ్రోజన్ గ్యాస్‌ను 1520లో పారాసెల్సస్ కనుగొన్నప్పటి నుండి, దాని ఇంధన సామర్థ్యాన్ని గుర్తించారు, 1800లలో సర్ విలియం గ్రోవ్ మొదటి హైడ్రోజన్ బ్యాటరీని సృష్టించాడు. నేడు హైడ్రోజన్ విండ్ అండ్ సోలార్ ఎనర్జీకి ముఖ్యమైన సహాయకంగా పరిగణించబడుతోంది. ముఖ్యంగా షిప్పింగ్ అండ్ ఏవియేషన్ వంటి రంగాల్లో బ్యాటరీలు భారీగా ఉండటం వల్ల ప్రాక్టికల్‌గా కొంత ఇబ్బందిగా ఉంటుంది. అయితే రెన్యూవబుల్ ఎనర్జీతో తయారు చేసే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ఖరీదైనది ఎందుకంటే దీనిని అత్యంత శుద్ధమైన నీరు అవసరం. పైగా ఫాసిల్ ఫ్యూయల్స్ నుండి తయారు చేసే గ్రే లేదా బ్లూ హైడ్రోజన్ కంటే ఎక్కువ ఖర్చు అవుతుంది. అయితే ప్రిన్స్‌టన్ యూనివర్సిటీలోని శాస్త్రవేత్తలు తమ కొత్త అధ్యయనంలో ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో యాసిడిఫై చేసి ఎలక్ట్రోలిసిస్‌లో ఉపయోగించవచ్చని కనుగొన్నారు. ఇది సాధారణంగా మినరల్ బిల్డప్ వల్ల ఎక్విప్‌మెంట్ డిగ్రేడ్ అవ్వకుండా చేస్తుంది.

### శక్తి వినియోగంలో పెరుగుదల

ట్రీటెడ్ వేస్ట్ వాటర్‌ను సల్ఫ్యూరిక్ యాసిడ్‌తో ఉపయోగించే ప్రాసెస్‌లో భాగంగా ఆధునిక ఏఐ సాంకేతికతను, చాట్ బాట్లను ఉపయోగించి ప్రోటాన్ ఎక్స్‌ఛేంజ్ మెంబ్రేన్ వాటర్ ఎలక్ట్రోలైజర్‌లో పరీక్షలు చేసి, కాల్షియం అండ్ మెగ్నీషియం ఐయాన్‌లు మెంబ్రేన్‌ను బ్లాక్ చేస్తాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. కానీ యాసిడ్ బఫర్ ద్వారా ప్రోటాన్‌లు ఇతర అయాన్‌లను అధిగమించి, కండక్టివిటీని నిర్వహిస్తాయి. ఈ టెక్నిక్ ఎలక్ట్రోలైజర్ స్టెబిలిటీని 8 గంటల నుండి 300 గంటలకు పెంచింది. ఉత్పత్తి ఖర్చులను దాదాపు సగానికి తగ్గించింది. అంటే వాటర్ ట్రీట్‌మెంట్ ఖర్చులో 47 తగ్గుదల కనిపించింవది. ఎనర్జీ ఉపయోగాన్ని 62 తగ్గించింది. యాసిడ్ సిస్టమ్‌లో పూర్తిగా రీసైకిల్ అవుతుంది. వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు దాదాపు ప్రతీ పట్టణంలో ఉంటాయి కాబట్టి ఈ అప్రోచ్ హైడ్రోజన్ ఉత్పత్తికి నీటి కొరత లేకుండా చేస్తుంది. ముఖ్యంగా - డ్రైవెన్ ఎలక్ట్రిసిటీ డిమాండ్, గ్లోబల్ వాటర్ స్కార్సిటీ పెరుగుతున్న సమయంలో ఈ అధ్యయనం సాల్ట్‌వాటర్ వంటి ఇతర ప్రయత్నాలతో కలిపి, గ్రీన్ హైడ్రోజన్‌ను సరసమైన, స్కేలబుల్ క్లీన్ ఎనరీ సోర్స్‌గా మార్చగలుగుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సాంకేతికత స్టీల్ ఫెర్టిలైజర్ వంటి హార్డ్-టు-డీకార్బనైజ్ ఇండస్ట్రీలను సపోర్ట్ చేస్తుంది.

# కొంచెం మోదం... కొంచెం ఖేదం

## 2025లో అంతర్జాతీయ వేదికపై భారత్ క్రీడలకు మిశ్రమ ఫలితాలు



పురుషుల హాకీ, బ్యాడ్మింటన్, షూటింగ్ ప్రతీ సంవత్సరం తరహాలోనే 'సమ్'తృప్తిని పంచాయి. చెస్‌లో మహిళల వరల్డ్ కప్ టైటిల్‌తో కాస్త అదనపు ఆనందం దక్కితే, ఆర్చరీ, బాక్సింగ్‌లలో ఫర్వాలేదనిపించే ఫలితాలు వచ్చాయి. ఫుట్‌బాల్, టెన్నిస్ ఎప్పటిలాగే నిరాశను పంచితే... వెయిట్‌లిఫ్టింగ్‌లో కొత్త తరం విజయాలు అందించలేకపోయింది. నీరజ్ చోప్రా తన స్థాయికి తగినట్లు పతకం తేలేక ప్రపంచ వేదికపై నిరాశ పర్చడం అనూహ్య ప్రదర్శనగా మిగిలిపోయింది. 2025లో క్రికెటేతర క్రీడల్లో భారత ఆటగాళ్లు అటు టీమ్ ఈవెంట్లలో, ఇటు వ్యక్తిగత క్రీడాంశాల్లోనూ మిశ్రమ ప్రదర్శన కనబర్చారు. ప్రపంచ వేదికపై ఓ ఆటగాడిని శిఖరాన నిలిపే అసాధారణ ప్రదర్శన లేదా అద్భుత క్షణాలు మాత్రం చెప్పుకోదగ్గవి ఏవీ రాలేదు. ఈ ఏడాది భిన్న క్రీడాంశాల్లో భారత ఆటగాళ్ల ప్రదర్శనను సమీక్షిస్తే... ఆర్చరీ: భారత్‌కు సంబంధించి ఆర్చరీలో ఈ ఏడాది గుర్తుంచుకోదగ్గ విధంగా సాగింది. నాలుగు ప్రపంచకప్‌లలో కలిపి భారత ఆర్చర్లు మొత్తం 15 పతకాలు గెలుచుకున్నారు. 2025 ప్రపంచ కప్ పతకాల పట్టికను భారత్ నాలుగో స్థానంతో ముగించింది. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత్ ఒక స్వర్ణం, ఒక రజతం గెలుచుకుంది. ఆసియా ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో 10 పతకాలతో అగ్రస్థానం సాధించడం విశేషం. వరల్డ్ పారా ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో శీతల్ దేవి స్వర్ణంతో మెరిసింది. ఫుట్‌బాల్: భారత ఫుట్‌బాల్ చరిత్రలో మరో చెత్త సంవత్సరంగా ఇది మిగిలిపోనుంది. అతి చిన్న జట్ల చేతుల్లో ఓడిపోవడంతోపాటు ప్రపంచ ర్యాంకింగ్స్‌లో మరింత దిగువకు పడిపోయింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 127వ ర్యాంక్‌లో ఉన్న టీమ్ చివరకు వచ్చేసరికి 142వ ర్యాంక్‌తో ముగించింది. మహిళల జట్టు కొంత మెరుగ్గా ఆడటం విశేషం. క్వాలిఫికేషన్ టోర్నమెంట్ గెలవడం ద్వారా 2026 ఆసియా కప్‌కు భారత మహిళలు అర్హత సాధించారు. రెజ్లింగ్: 2025 వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత్ ఏకైక పతకాన్ని గెలుచుకుంది. మహిళల 53 కేజీల విభాగంలో అంతిమ్ ఆ ఘనతను సాధించింది. ఆసియా చాంపియన్‌షిప్‌లో మన దేశం 10 పతకాలు గెలుచుకుంది. తాను రిటైర్మెంట్‌ను వీడి మళ్లీ రెజ్లింగ్ బరిలోకి దిగుతున్నట్లు స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఏడాది చివర్లో ప్రకటించింది. సీనియర్లతో పోలిస్తే ప్రపంచ అండర్ 20, అండర్ 23 ఈవెంట్లలో మన రెజ్లర్లు మెరుగైన ప్రదర్శన కనబర్చి భవిష్యత్తుపై ఆశలు రేపారు. టెన్నిస్: పురుషుల టెన్నిస్‌లో భారత్‌కు సంబంధించి చెప్పుకోదగ్గ విశేషాలేమీ లేవు. ఏ ఒక్కరు కూడా టాప్ 200 ర్యాంకింగ్స్‌లోకి వెళ్లలేకపోగా, చాలెంజర్ టూర్‌లో సింగిల్స్ విభాగంలో ఒక్కరూ కనీసం ఒక్క టైటిల్ కూడా గెలవలేకపోయారు. ఏటీపీ టూర్ డబుల్స్‌లో యూకీ బాంబ్రీ దుబాయ్ ఓపెన్ గెలవగా, రిత్విక్ బొల్లిపల్లి చిలీ ఓపెన్ సాధించాడు. డేవిస్ కప్‌లో స్విట్జర్లాండ్‌ను ఓడించి భారత్ 2026 డేవిస్ కప్ క్వాలిఫయర్ దశకు అర్హత సాధించగా... బిల్లీ జీన్‌కింగ్ కప్‌లో భారత్ ప్లే ఆఫ్స్ దశ వరకు వెళ్లగలిగింది. వర్ధమాన క్రీడాకారిణుల్లో శ్రీవల్లి రష్మిక, మాయ చక్కటి ఆటతో అందరి దృష్టిలో పడినా... ఫలితాలపరంగా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. సీనియర్ డబుల్స్ స్టార్, రెండు గ్రాండ్‌స్లామ్‌ల విజేత రోహన్ బోపన్న ఈ ఏడాది ఆటకు రిటైర్మెంట్ ప్రకటించాడు. బ్యాడ్మింటన్: భారత షట్లర్లు అంతర్జాతీయ వేదికపై మెరుగైన ప్రదర్శన కనబర్చారు. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో సాత్విక్ సాయిరాజ్ చిరాగ్ శెట్టి జోడి కాంస్యం గెలుచుకోవడం ఈ ఏడాది హైలైట్ కాగా బీడబ్ల్యూఎఫ్ టూర్‌లో మరో మూడు టైటిల్స్ మన ఆటగాళ్ల ఖాతాలో చేరాయి. ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను లక్ష్య సేన్, యూఎస్ ఓపెన్‌ను ఆయుశ్ శెట్టి గెలుచుకోగా... మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి టెసా జాలీ జోడి సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. టేబుల్ టెన్నిస్: వరల్డ్ టీటీ టూర్‌లో భారత ఆటగాళ్లు రెండు టైటిల్స్ సాధించగలిగారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో దియా మనుష్ జోడీ ట్యూనిస్ కంటెండర్ టోర్నీని, పురుషుల డబుల్స్‌లో సత్యన్ ఆకాశ్ ద్వయం లాగోస్ కంటెండర్ టోర్నీని సొంతం చేసుకున్నారు. ఆసియా టీటీ చాంపియన్‌షిప్‌లో కనీసం ఒక్క పతకమైనా గెలుచుకోవడంలో భారత ప్యాడ్లర్లు సఫలం కాలేకపోయారు. పురుషుల టీమ్ 11వ, మహిళల టీమ్ 12వ ర్యాంక్‌తో ఈ ఏడాదిని ముగించింది. షూటింగ్: ఈ ఏడాది షూటింగ్‌లో భారత్ ప్రదర్శన సంతృప్తికరంగా సాగింది. అన్ని ప్రపంచకప్‌లలో కలిపి 11 స్వర్ణాలు సహా మొత్తం 28 పతకాలు గెలుచుకున్న భారత్... ఓవరాల్‌గా రెండో స్థానంతో ముగించింది. వరల్డ్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో కూడా మన షూటర్లు మొత్తం 13 పతకాలు అందించారు. ఈ ఏడాది కొత్తగా వెలుగులోకి వచ్చి వేర్వేరు టోర్నీల్లో సత్తా చాటిన షూటర్‌గా సురుచి సింగ్ (మహిళల పిస్టల్)కు గుర్తింపు లభించింది. వెయిట్‌లిఫ్టింగ్: వరల్డ్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ మహిళల 48 కేజీల విభాగంలో మీరాబాయి చాను రజత పతకాన్ని గెలుచుకుంది. స్వదేశంలో జరిగిన కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించింది. ఇవి మినహా ఈ క్రీడాంశంలో భారత్ నుంచి చెప్పుకోదగ్గ ప్రదర్శన ఏదీ లేదు. హాకీ: భారత పురుషుల జట్టు ఆసియా కప్‌లో విజేతగా నిలిచి వచ్చే ఏడాది జరిగే ప్రపంచ కప్‌కు అర్హత సాధించడం చెప్పుకోదగ్గ విశేషం. అయితే ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్ టోర్నీలో పేలవ ప్రదర్శనతో జట్టు ఎనిమిదో స్థానంతో ముగించింది. మహిళల హాకీ జట్టు ప్రదర్శన అయితే మరీ పేలవంగా ఉంది. చెప్పుకోదగ్గ విజయం ఒక్కటీ దక్కకపోగా...ప్రొ హాకీ లీగ్‌లో దిగువ స్థానానికి పడిపోయింది. చెస్: మహిళల చెస్ వరల్డ్ కప్‌లో భారత్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్ చాంపియన్‌గా,

# ప్లేస్ కోసం కుస్తీ ఇషాన్, పంత్, జురెల్?లో ఛాన్స్ ఎవరికి దక్కేనో?

## న్యూజిలాండ్ సిరీస్ కోసం టీమ్?ఇండియా వికెట్ కీపర్ ఎంపికపై ఉత్కంఠ- దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న ధ్రువ్ జురెల్, ఇషాన్ కిషన్- రిషబ్ పంత్ కు పోటీగా మారిన యువ కెరటాలు



న్యూజిలాండ్?తో జరగబోయే వన్డే సిరీస్ కు భారత జట్టు ఎంపిక ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. జట్టులో వికెట్ కీపర్ స్థానం కోసం ముగ్గురు స్టార్ ప్లేయర్స్ మధ్య గట్టి పోటీ నెలకొంది. సీనియర్ ప్లేయర్ రిషబ్ పంత్, యంగ్ డైనమైట్ ఇషాన్ కిషన్, యువ సంచలనం ధ్రువ్ జురెల్, ఈ ముగ్గురూ రేసులో ఉన్నారు. అయితే ఇది కేవలం వికెట్ కీపర్ సమస్య కాదు, జట్టులో ఎవరి రోల్ ఏంటి అనే దానిపైనే సెలెక్షన్ ఆధారపడి ఉంటుంది. ఓపెనర్ కు బ్యాకప్ కావాలా? లేక మిడిల్ ఆర్డర్ లో ఫినిషర్ కావాలా? అనే క్లారిటీ సెలెక్టర్లకు ఉండాలి. ప్రస్తుతం ఈ ముగ్గురి ఫామ్ ను బట్టి చూస్తే, తుది జట్టులో ఎవరికి చోటు దక్కే అవకాశం ఉందో ఓ లుక్కేద్దాం.

### జురెల్ జోరు మామూలుగా లేదు

యువ కెరటం ధ్రువ్ జురెల్ దేశవాళీ క్రికెట్?లో దుమ్మురేపుతున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఉత్తర ప్రదేశ్ తరఫున ఆడుతున్న జురెల్, తన బ్యాటింగ్ విశ్వరూపాన్ని చూపిస్తున్నాడు. ఆడిన మొదటి మూడు ఇన్నింగ్స్ ల్లోనే ఏకంగా 307 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. బంతిని ఫుట్ బాల్ లా చూస్తూ.. క్రీజులో నిలదొక్కుకోవడం, అవసరమైనప్పుడు గేర్ మార్చి హిట్టింగ్ చేయడం జురెల్ లో కనిపిస్తున్న స్పెషాలిటీ. అయితే వన్డే జట్టులోకి నేరుగా ఎంపికవడానికి ఇది సరిపోతుందా అనేది ప్రశ్న. లిస్ట్ %ూ% క్రికెట్ లో అతనికి ఇంకా పెద్దగా అనుభవం లేదు. భవిష్యత్తు కోసం జురెల్ ను సిద్ధం చేయవచ్చు కానీ, ప్రస్తుతానికి ప్రధాన కీపర్ గా అతను ఇంకా నిరూపించుకోవాల్సింది ఉంది.

### పంత్ రికార్డు బాగున్నా ఫామ్ ఏది?

రిషబ్ పంత్ అంటేనే మ్యాచ్ విన్నర్ అనే పేరుంది. 31 వన్డేల్లో 33.50 సగటుతో 871 పరుగులు చేసిన మంచి ట్రాక్ రికార్డ్ అతని సొంతం. టాలెంట్ పరంగా చూస్తే పంత్?కు ఎవరూ సాటిరారు. కానీ ప్రస్తుత ఫామ్ మాత్రం అతనికి మైనస్?గా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో గుజరాత్?పై చేసిన 70 పరుగులు మినహా మిగతా రెండు ఇన్నింగ్స్ ల్లో పంత్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఒకవైపు పోటీదారులు సెంచరీలతో చెలరేగుతుంటే, పంత్ మాత్రం నిలకడ లేమితో సతమతమవుతున్నాడు. కేవలం గత రికార్డులను చూసి ఎంపిక చేయడం కంటే, ఇప్పుడు ఎవరు టచ్?లో ఉన్నారనేది ముఖ్యం కాబట్టి పంత్ ఈ రేసులో కాస్త వెనుకబడే అవకాశం ఉంది.

### ఇషాన్ కిషన్ ఊచకోత

ప్రస్తుతం ఉన్న ఆప్షన్లలో ఇషాన్ కిషన్ క్లియర్ ఫేవరెట్?గా కనిపిస్తున్నాడు. ఇప్పటికే 27 వన్డేల్లో 42.40 సగటుతో ఏకంగా 933 పరుగులు చేసిన అనుభవం ఇషాన్ సొంతం. ఇందులో ఒక అద్భుతమైన డబుల్ సెంచరీ కూడా ఉంది. ఇక రీసెంట్ ఫామ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటకపై ఆరో నంబర్?లో బ్యాటింగ్?కు వచ్చి కేవలం 39 బంతుల్లోనే 125 పరుగులు బాది రికార్డు సృష్టించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ టాప్ రన్ స్కోరర్?గా నిలిచాడు. ఇషాన్ ప్రస్తుతం బౌలర్లను ఒక ఆట ఆడుకుంటున్నాడు.

### లెఫ్ట్ హ్యాండర్ అడ్వాంటేజ్

భారత జట్టుకు మిడిల్ ఆర్డర్?లో ఒక లెఫ్ట్ హ్యాండర్ అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో కూడా ఇషాన్ కిషన్?కే ఎక్కువ మార్కులు పడుతున్నాయి. రిషబ్ పంత్ కూడా లెఫ్ట్ హ్యాండరే అయినప్పటికీ, ఇషాన్ కిషన్ గేమ్ టెంపోను మార్చే విధానం అద్భుతం. అతను వార్మ్ అప్ అవ్వడానికి ఎక్కువ బంతులు తీసుకోడు, వచ్చిన వెంటనే అటాక్ మొదలుపెడతాడు. అంతేకాకుండా 6వ స్థానంలో బ్యాటింగ్ చేసి సక్సెస్ అవ్వడం ద్వారా, జట్టుకు అవసరమైన ఫ్లెక్సిబిలిటీని ఇస్తున్నాడు. అంటే ఓపెనర్ గానే కాకుండా ఫినిషర్ గా కూడా తాను పనికొస్తానని నిరూపించుకున్నాడు. ఇక మొత్తంగా చూస్తే ప్రస్తుతం అందరి ఫోకస్ ఇషాన్ కిషన్ వైపే ఉంది. మిడిల్ ఆర్డర్?లో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కుదిరేలా చూడాలన్నా, వేగంగా ఆడే సత్తా ఉన్నవాళ్లు కావాలన్నా ఇషానే బెస్ట్ ఛాయిస్. జురెల్ అద్భుతమైన ఫామ్?లో ఉన్నప్పటికీ, అతన్ని ట్రావెల్ రిజర్వ్?గా లేదా బ్యాకప్?గా ఉంచే అవకాశం ఉంది. ఇక పంత్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేసి మళ్లీ గాడిలో పడేవరకు వేచి చూడక తప్పదు. కాబట్టి న్యూజిలాండ్ సిరీస్?కు ఇషాన్ కిషన్?కే వికెట్ కీపర్?గా బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. చూడాలి మరి సెలక్టర్లు ఎలాంటి ట్విస్టులు ఇస్తారో.

# "కొత్త" ఆశలు చిగురింపజేసే నూతన సంవత్సరం ఈ అలవాట్లతో '2026'కు స్వాగతం పలుకుదాం!

## నూతన సంవత్సరం ప్రతి ఏడాది కొత్త అనుభూతే - 2026లో ఈ అలవాట్లు చేసుకోండి!




ఏడాది మారుతోందంటే కేవలం కేలండర్ మార్పు మాత్రమే కాదు. మన ఆరోగ్యం, మనసు, కుటుంబం, కొలువులు, ఆదాయం ఇలా అన్నింటినీ పరీక్షించుకునే, సమీక్షించుకునే సమయం కూడా. కొత్త ఏడాది మనకు ఏమిస్తుందనేది, మనం ఎంత సన్నద్ధంగా ఉన్నామనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ క్రమంలో ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలంటే, కొన్ని అలవాట్లు చేసుకోవాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### గ్లాసెడు నీరు :

'రోజూ తగినన్ని నీళ్లు తాగండి, అనారోగ్యాలు దరిచేరవు' అంటుంటారు డాక్టర్లు. అందుకే, నిద్రలేచిన వెంటనే సెల్?ఫోన్ పట్టకుండా ఓ గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగండి. శరీరంలో వ్యర్థాలను పంపించడానికి ఇది దోహదం చేస్తుంది. గోరువెచ్చని నీరు జీర్ణవ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. ఇది ప్రేగుల కదలికలను సులభతరం చేసి, తిన్న ఆహారం త్వరగా విచ్ఛిన్నం కావడానికి, మలబద్ధకం సమస్య తగ్గడానికి సహాయపడుతుంది. బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. అలాగే, ఈ అలవాటు కేంద్ర నాడీ వ్యవస్థను శాంతపరచి, ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వాతావరణం, ఆహార పద్ధతుల దృష్ట్యా పురుషులు 3 లీటర్లు, మహిళలు 2.2 నుంచి 2.5 లీటర్ల నీళ్లు తాగాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ అధ్యయనం పేర్కొంది. అలాగే, భోజనం చేయడానికి అరగంట ముందు, భోజనం చేసిన అరగంట తర్వాత నీరు తాగాలని అధ్యయనం పేర్కొంది. భోజనం చేస్తున్నప్పుడు, చేసిన వెంటనే నీరు తాగకూడదని తెలిపింది.

### వ్యాయామం

యుక్త వయసులో ఉన్నప్పుడు నిద్రలేకుండా, ఆహారం పట్టించుకోకుండా, ఎంజాయ్ చేస్తూ ఉంటారు. ఈ క్రమంలో వ్యాధులు చెప్పిరావు. మీ వయసెంతనీ అడగవు. ఇందుకు మంచి జీవనశైలే నిజమైన ఔషధం. ఆరోగ్యంగా ఉండాలన్నా, ఆయుష్షు పెరగాలన్నా శారీరకంగా, మానసికంగా బలంగా ఉండాలంటున్నారు నిపుణులు. అందుకే, పెద్దవాళ్లు వారానికి కనీసం 150 నిమిషాల సేపు నడక, జాగింగ్ వంటి ఒక మాదిరి వ్యాయామాలు చేయాలి. దీని వల్ల శరీరం ఫిట్?గా, కండరాలు దృఢంగా ఉండటానికి, బరువు అదుపులో ఉండటానికి, ఆయుష్షు పెరగటానికి తోడ్పడుతుంది. అయితే, జాగింగ్ చేయటం, జిమ్?లకు వెళ్లటం కుదరనివారు నిరుత్సాహ పడాల్సిన పనేమీ లేదు. ఇంటి పనులు, తోటపని వంటివీ కూడా వ్యాయామం కిందికే వస్తాయి. ఇల్లు ఊడ్చటం, తుడవటం, ఆఫీసుకు నడుచుకుంటూ వెళ్లటం వంటి పనులను వారానికి 150 నిమిషాలు సేపు చేసినా కూడా అకాల మరణం ముప్పు 28 శాతం వరకు తగ్గుతున్నట్లు అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

### సమతులాహారం :

కడుపు నిండితే సరిపోదు. శరీరానికి కావాల్సిన పోషకాలు అందాలంటున్నారు నిపుణులు. రోజుకు ఏది, ఎంత తీసుకుంటున్నామో చూసుకోవాలి. మన శరీరానికి అవసరమైన అన్ని రకాల పోషకాలను సరైన మోతాదులో తీసుకోవాలి. అందుకే, డైట్ లిటరసీ కూడా కావాలి. ఇవాళ ఆహారం, రేపటి శరీర ఎదుగుదలకు, మెదడు, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. అంటే, మనం తినే తిండే రేపటి ఆరోగ్యం. కాబట్టి, శరీరానికి అవసరమైన కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఫైబర్ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా సమతులాహారం తినడం వల్ల బరువు నియంత్రణలో ఉండటంతో పాటు రోజంతా ఉత్సాహంగా ఉండటానికి అవసరమైన శక్తిని ఇస్తుంది. అలాగే, గుండె జబ్బులు, దయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఫోన్ లేదా టీవీ చూస్తూ ఆహారం తినే అలవాటు ఉంటే దానికి స్వస్తి చెప్పండి. తినే ఆహారాన్ని మనసు పెట్టి, పదార్థాలను ఆస్వాదించండి.

### తిన్న తర్వాత నడక :

రోజూ మధ్యాహ్నం, రాత్రి భోజనం చేసిన తరవాత పది నిమిషాల పాటు నడవండి. ఇది కడుపు, ప్రేగులలో కదలికలు ఏర్పడి, ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే, మీ రోజును ఉత్సాహంగా ఉంచుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. అంతేకాకుండా, గుండె ఆరోగ్యంగా ఉండటంతో పాటు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రాత్రి భోజనం తర్వాత నడవడం వల్ల ఒత్తిడి తగ్గి, ప్రశాంతంగా నిద్ర పడుతుంది.

నిద్ర :

రోగనిరోధక శక్తిని పెంచుకోవటం అనగానే ఆరోగ్యకర ఆహారం, వ్యాయామం, విటమిన్లు, సూపర్ ఫుడ్స్ వంటివే గుర్తుకొస్తుంటాయి. కానీ, కంటి నిండా నిద్ర పోవటమూ ముఖ్యమంటున్నారు నిపుణులు. రోజూ ప్రశాంతమైన నిద్ర లేకపోతే అలసటతో పాటు దీర్ఘకాలంలో అనేక తీవ్రమైన శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ క్రమంలో రక్తపోటు, మధుమేహం, రోగనిరోధక శక్తి తగ్గడం, ఊబకాయం లాంటి సమస్యలతో గుండె సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా, జ్ఞాపకశక్తి క్షీణించడం, తీవ్రమైన ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి, అర్ధరాత్రి వరకూ టీవీలు, మొబైల్ ఫోన్లు చూడటం మానేసి, త్వరగా నిద్రకు ఉపక్రమించండి. ఈ నేపథ్యంలో ఆరోగ్యవంతుల్లో రాత్రిపూట 7-9 గంటల నిద్ర అవసరం. అలాగని ఎక్కువసేపు పడుకోవద్దు. అతిగా నిద్రపోవడం అనేక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటుందని, టైప్ దయాబెటిస్, గుండె జబ్బులు, ఊబకాయం, డిప్రెషన్, తలనొప్పి, వైద్య పరిస్థితి కారణంగా చనిపోయే ప్రమాదం ఎక్కువ ఉంటుందని %ష్రశీజూ౯ఱఅంఎవ౯ఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది.

### తరచూ వైద్య పరీక్షలు :

శరీరంలోని మార్పులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా, తదనుగుణంగా ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకోవచ్చు. కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలను చూపవు. క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడం వల్ల బీపీ, డయాబెటిస్, గుండెజబ్బులు, కొన్ని క్యాన్సర్లు వంటివి తొలి దశలోనే గుర్తించి, ప్రాణాపాయం కలగకుండా నివారించవచ్చు. అంతేకాకుండా, వీటిని ప్రారంభ దశలో గుర్తించినప్పుడు తక్కువ ఖర్చుతో, సులభంగా నయం చేసే అవకాశం ఉంటుంది. ఇది ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఇవి చూడటానికి చిన్న అలవాట్లుగా కనిపిస్తాయి. వీటికోసం పెద్దగా కష్ట పడాల్సిన అవసరం కూడా లేదు. కానీ, ఈ అలవాట్లు దీర్ఘకాలంలో అనేక ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# పిల్లలు సరిగా నిద్రపోవడం లేదా? ఇది చిన్న సమస్య కాదంటున్న నిపుణులు!

## నిద్రలేమితో దీర్ఘకాలిక సమస్యలు- నాణ్యమైన నిద్ర ఎంత సమయం అవసరమో తెలుసా?



పిల్లలకు మంచి పోషకాహారం ఇవ్వటమే కాదు, కంటి నిండా నిద్ర పోయేలా చూసుకోవటమూ ముఖ్యమే. 6 నుంచి 12 ఏళ్ల పిల్లలు రోజుకు కనీసం 9 గంటలన్నా నిద్రపోవాలంటున్నారు నిపుణులు. కానీ, చాలామంది చిన్నారులకు ఇది కలగానే మిగిలిపోతోంది. ఈ క్రమంలో నిద్రలేమి ఈ రోజుల్లో పెద్దలకే కాదు, పిల్లలకూ పెను సవాలుగా మారుతోంది. రాత్రిపూట ఆదమరచి నిద్రపోవాల్సిన పిల్లలు నిద్ర పట్టక సతమతమవుతున్నారు. అయితే, నిద్రలేమి పిల్లలకు శారీరకంగానే కాదు, దీర్ఘకాలంలోనూ అనేక సమస్యల్ని తెచ్చి పెడుతుంది. ఈ నేపథ్యంలో నిద్రలేమికి దారితీసే అలవాట్లు, దీర్ఘకాలంలో ఎలాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం! పిల్లల ఎదుగుదలకు కావాల్సిన 'గ్రోత్ హార్మోన్' నిద్రలోనే విడుదలవుతుంది. బాగా నిద్రపోయే పిల్లల్లో రోగనిరోధక వ్యవస్థ బలోపేతమవుతుంది. మెదడు ఎదుగుదల బాగుంటుంది. పిల్లలు పగలు చదువుకున్నాదంతా మెదడులో రాత్రిపూట నిల్వ అవుతుంది. తగినంత సమయం, సరిగా నిద్రపోకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. అందుకే పిల్లలు హాయిగా నిద్రపోవడం అలవాటు చేసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. "నడుం పోటు" గురించి తెలుసా? - ఇదీ గుండెపోటులాగే ఉంటుందంటున్న నిపుణులు!

### నిద్రలేమికి దారితీసేవి :

క్రమశిక్షణారాహిత్య జీవనశైలి. రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం రాత్రిళ్లు ఫోన్లలో, కంప్యూటర్లలో, ల్యాప్?టాప్?లలో వీడియోలు చూడటం, చాటింగులు చేస్తూ ఉండడం. అర్ధరాత్రి దాటేవరకూ చదువుతూ ఉండడం. దీర్ఘకాలిక సమస్యలు : దీర్ఘకాలిక నిద్రలేమి ఉన్నవారికి అలసట, ఊబకాయం, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది. చిరాకు, డిప్రెషన్ వంటి భావోద్వేగ సమస్యలు. టైప్-2 డయాబెటిస్ ప్రమాదం ఎక్కువవుతుంది. శరీర సహజ రక్షణ వ్యవస్థ ఇన్?ఫెక్షన్లకు వ్యతిరేకంగా పనిచేయలేదు. మెదడు పనిచేసే విధానంపై నిద్రలేమి చాలా ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఒత్తిళ్లు, నిద్ర సరిగా లేకపోవడం వల్ల పొట్టలో యాసిడ్ ఉత్పత్తవుతుంది. నిర్ణయాత్మక శక్తి, జ్ఞాపకశక్తి తగ్గిపోతాయి.

రాత్రిళ్లు ఫోన్ చూడటం ( పగటిపూట నిద్రమత్తు అలసట, చిరాకు ఆలోచించడంలో, దృష్టిసారించడంలో, గుర్తుంచుకోవడంలో ఇబ్బంది తరచూ తలనొప్పి తీవ్రమైన లక్షణాలు : కునుకుపాట్లుజి అనియంత్రిత కంటి కదలికలు స్పష్టంగా మాట్లాడలేకపోవడం వాలిపోతున్న కనురెప్పలు చేతులు వణకడం దృశ్య, స్పర్శ భ్రాంతులు

అధ్యయనం ప్రకారం, నాణ్యమైన నిద్ర ఎంత సమయం అవసరం : వయసు నిద్ర(గంటల్లో) 0-2 నెలలు 16-18 2 - 12 నెలలు 12-16 1-3 సంవత్సరాలు 0-16 3-5 సంవత్సరాలు 11-15 5-14 సంవత్సరాలు 9-13 14-18 సంవత్సరాలు 7-10 వయసుకు తగ్గట్లు నిర్ణీత సమయం పాటు నిద్ర ఉండేలా చూసుకోవాలి. రాత్రిపూట నిద్రకు ఉపక్రమించేందుకు కనీసం గంట ముందే ఫోన్, ల్యాప్?టాప్ లాంటివి ఆపేయాలి. నిద్ర బాగా పట్టేందుకు శరీరంలో మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలవుతుంటుంది. వెలుతురు ఎక్కువగా ఉంటే ఈ హార్మోన్ విడుదల తగ్గుతుంది. కాబట్టి, రాత్రిళ్లు లైట్ తక్కువగా ఉండేలా చూసుకోవాలి. రాత్రి ఏడెనిమిది గంటల పాటు నిద్రపోవడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంటుంది. కాబట్టి, ఉదయం నిద్రలేవగానే మంచినీరు తాగాలి. క్యారెట్ లాంటి కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. రోజూ 15-20 నిమిషాల వ్యాయామం చేయాలి.

# జాన్వీ కపూర్ గత ఏడాదిలా మమా అనిపిస్తే సరిపోదు!



జాన్వీ కపూర్ కెరీర్ లో సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతుంది. ఇంకా చెప్పాలంటే డెబ్యూ ధడక్ తర్వాత చేసిన సినిమాలేవి ఆశించిన ఫలితాలు అందించలేదు. టాలీవుడ్ లో లాంచ్ అవ్వనంత కాలం అమ్మడి ఎంట్రీపై విపరీ తమైన బజ్ క్రియేట్ అయింది. కానీ దేవర తో లాంచ్ అయిన తర్వాత అందులో అమ్మడి పాత్రకు ప్రశంసలకు బధులు విమర్శలు ఎదుర్కొంది. దేవర కు డివైడ్ టాక్ రాగా, అందులో జాన్వీ పాత్ర విమర్శలకు గురైంది.జాన్వీ ఆరేళ్ల కెరీర్ లో ఏడెనిమిది సినిమాలే చేసింది. వాటిలో చెప్పుకోదగ్గవి ధడక్ .. ఆ తర్వాత దేవర మాత్రమే. దేవరతోపాటు గత ఏడాది మిస్టర్ అండ్ మిస్టర్స్ మహిఉలజ్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ రెండు కూడా ఆశించిన ఫలితాలివ్వలేదు. అంతకు ముందు ఏడాది...ఇంకా ముందుకెళ్లినా? జాన్వీ ఖాతాలో విజయాలు ఎక్కడా కనిపించలేదు. దీంతో జాన్వీ కపూర్ కి బాలీవుడ్ లో ఇప్పటికిప్పుడో సక్సెస్ అనివార్యమైంది.గతం తరహాలో ఇప్పుడు థియేటర్లోకి వచ్చి మమా అనిపిస్తే సరిపోదు. బ్లాక్ బస్టర్ పడాల్సిందే. ప్రస్తుతం జాన్వీ కపూర్ నటిస్తోన్న హిందీలో రెండు చిత్రాలు రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ పరమ్ సుందరి చిత్రాల్లో నటిస్తోంది. అలాగే తెలుగులో ఆర్సీ 16లోనూ నటిస్తోంది. ఈ మూడు ఇదే ఏడాది ప్రేక్షకుల ముందు కొస్తున్నాయి. వాటిపై అంచనాల సంగతి పక్కన బెడితే జాన్వీ మాత్రం హిట్ కొట్టాల్సిందేనని టాక్ బలంగా మొదలైంది. ఈ సినిమాలు కూడా అటు ఇటూ అయితే? జాన్వీ సక్సెస్ రేస్ నుంచి పూర్తిగా తప్పుకోవాల్సిందేనని మాట అంతే బలంగా వినిపిస్తుంది.పటౌడీ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన సారా అలీఖాన్ ఇప్పటికే అదే ఫేజ్లో కొనసాగుతుంది. ఆరంభంలో దక్కిన గౌరవం..గుర్తింపు ఇప్పుడు దక్కడం లేదు. కారణం వరుస వైఫల్యాలు ఎదురవ్వడం అన్నది వర్దమాన భామలంతా గుర్తించాలి. మరి ఈ విషయాల్ని జాన్వీ ఎంత వరకూ పరిగణలోకి తీసుకుంటుందో చూడాలి.

# నటవారసుడిలో ఎక్కడుంది లోపం?




సోమవారం టెస్ట్ లో ఘోరంగా విఫలమైన తర్వాత, జునైద్ ఖాన్ - ఖుషి కపూర్ ల లవ్‌యాపా , హిమేష్ రేషమ్మియా నటించిన బాదాస్ రవి కుమార్ రెండూ మంగళవారం కలెక్షన్లలో మరింత తగ్గుదలను చవిచూశాయి. రెండు సినిమాలు ఒకే రోజు అంటే ఫిబ్రవరి 7న విడుదలయ్యాయి. కానీ నాలుగు రోజులకే కలెక్షన్లు లేక చాప చుట్టేసాయని బాలీవుడ్ మీడియా కథనాలు ప్రచురించింది.అయితే లవ్ యాపా నటులు ఇప్పటికీ ప్రచారం కోసం తపిస్తున్నారు. తాజాగా ఇంటర్నెట్ లో ఫరా ఖాన్ - జునైద్ ఖాన్ ల వీడియో ఒకటి వైరల్ అవుతోంది. లవ్‌యాపా ప్రచారంలో భాగంగా జునైద్ తో కలిసి వెళ్లిన ఫరా తన ఇంటి పనిమనిషితో పరాచికం ఆడిన వీడియో కడుపుబ్బా నవ్వించింది. జునైద్ ని చూడగానే ఎవరు ఇది? అని సందేహించడం... ఆమిర్ కొడుకు చాలా పొట్టివాడు! అనే పరిహాసంతో కడుపుబ్బా నవ్విస్తుంది. వారి మధ్య సరదా పరిహాసం అందరినీ చిలౌట్ చేసింది. నిజానికి అమీర్ ఖాన్ పొట్టి. కాబట్టి అతడి వారసుడు కూడా పొట్టిగా ఉండాలని చాలా మంది భావిస్తారు. కానీ జునైద్ చాలా ఎత్తు. ఇక్కడ జునైద్ ఒడ్డూ పొడుగూ మ్యాటర్ కాదు. అతడు నటించిన రొమాంటిక్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫ్లాపైంది. అతడు ప్రజల్ని థియేటర్లకు రప్పించేంత పెద్ద స్టార్ కాలేకపోయాడు. అతడు ఆశించినది సాధించాలి అంటే చాలా దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.ఒక పెద్ద స్టార్ నటవారసుడు వస్తున్నాడు! అనే క్యూరియాసిటీ ప్రజల్లో లేకపోవడం కూడా జునైద్ కి పెద్ద మైనస్. అలాగే పెద్ద సూపర్ స్టార్ వారసుడు కాబట్టి జునైద్ ఎవరికీ అంతు చిక్కని వాడు కాదు. అతడు చాలా సాధా సీదా బోయ్ లా ఉన్నాడు. అందరితో కలిసిపోయే మనస్తత్వం అతడిని స్వీటెస్ట్ బోయ్ గా చూపిస్తోంది. అయితే ఇండస్ట్రీకి కావాల్సింది స్వీటెస్ట్ కాదు.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో దుమారం రేపే హాటెస్ట్ గయ్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బాలీవుడ్ లో అతడు హృతిక్ రోషన్, రణ్ వీర్ లతో పోటీపడటం అంత సులువు కాదు. కనీసం అతడు వైవిధ్యమైన సినిమాలతో ఇతరుల కంటే తాను ఎలా బెస్ట్ అనేది నిరూపించాల్సి ఉంటుంది. కంటెంట్ అతడిని కింగ్ గా మార్చగలదని కూడా విశ్లేషిస్తున్నారు. అమీర్ ఖాన్, ఫరాఖాన్ సహా చాలా మంది సెలబ్రిటీలు ప్రచారం చేసినా కానీ, లవ్

# లైలా’ను టార్గెట్ చేయడం.. మంచికేనా?




వంగాడ్ం రోజుల ముందు జరిగిన ‘లైలా’ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ చేసిన ‘151 గొర్రెలు.. 11 గొర్రెలు’ కామెంట్ సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. మూడు రోజుల ముందు జరిగిన ‘లైలా’ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ చేసిన ‘151 గొర్రెలు.. 11 గొర్రెలు’ కామెంట్ సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. పృథ్వీ ఎంత కవర్ చేసే ప్రయత్నం చేసినా.. ఇది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేయడంలో భాగమే అనడంలో సందేహం లేదు. అసలే ఓటమి బాధ నుంచి ఇంకా కోలుకోలేకపోతున్న వైసీపీ వారికి ఈ కామెంట్ మండేలా చేసింది. దీంతో సోషల్ మీడియా వేదికగా పృథ్వీని టార్గెట్ చేసే క్రమంలో ‘లైలా’ సినిమా మీద పడిపోయారు. ‘బాయ్‌కాట్ లైలా’ అంటూ హ్యాష్ ట్యాగ్ పెట్టి రెండు రోజులు ఆ సినిమాను డీగ్రేడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై హీరో విశ్వక్సేన్, నిర్మాత సాహు గారపాటి కలిసి ప్రెస్ మీట్ పెట్టి వివరణ ఇచ్చినా.. విశ్వక్ సారీ కూడా చెప్పినా కూడా వైసీపీ ఫ్యాన్స్ తగ్గట్లేదు. వివరణలో లోపాలు వెతుకుతూ.. అలాగే విశ్వక్ మిడిల్ ఫింగర్ చూపిస్తున్న ‘లైలా’ పోస్టర్లను చూపిస్తూ అతణ్ని, సినిమాను మరింతగా టార్గెట్ చేస్తూనే ఉన్నారు. బాయ్‌కాట్ లైలా.. బాయ్‌కాట్ లైలా అంటూ ఊగిపోతున్నారు. సినిమా ఎలా ఆడుతుందో చూస్తాం అంటూ తొడగొడుతున్నారు. ఐతే బాలీవుడ్లో ఇలాంటి బాయ్‌కాట్ ఉద్యమాలు ఎలా శ్రుతి మించి.. వికటించాయో తెలిసిందే. మరీ ఎక్కువ టార్గెట్ చేయాలని చూస్తే ఏం జరుగుతుందో ‘పఠాన్’ లాంటి సినిమాలు రుజువు చేశాయి. జనాలకు ఈ బాయ్‌కాట్ స్లోగన్లు చిరాకు తెప్పించి, షారుఖ్ మీద సానుభూతి పెరిగి.. ఆ సినిమా అవ్వాల్సిన దాని కంటే పెద్ద హిట్ అయింది. దీంతో బాయ్‌కాట్ బ్యాచ్ నోళ్లు మూతపడ్డాయి. ఇప్పుడు ‘లైలా’ విషయంలో అలాగే జరిగినా ఆశ్చర్యం లేదు. సారీ చెప్పాక కూడా సినిమా చంపేస్తాం అంటూ వార్నింగ్‌లు ఇస్తే.. మిగతా వర్గాల నుంచి ‘లైలా’ మద్దతు లభించడం ఖాయం. అసలిక్కడ వైసీపీ బ్యాచ్.. ‘లైలా’కు ఫ్రీ పబ్లిసిటీ ఇస్తోందనే చర్చ కూడా జరుగుతోంది. పెద్దగా హైప్ లేని ఈ సినిమా గురించి మూడు రోజులుగా సోషల్ మీడియాలో ఇంత చర్చ జరిగేలా చేసి, బజ్ పెరగడానికి కారణం వైసీపీ వాళ్లే అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సినిమాలో కంటెంట్ ఉన్నట్లయితే సినిమా పెద్ద హిట్ అయి కూర్చున్నా ఆశ్చర్యం లేదు. అదే సమయంలో సినిమాలో విషయం లేకపోతే.. వైసీపీ వాళ్లు దాన్ని ప్రత్యేకంగా తొక్కడం అంటూ ఏమీ ఉండదు. అదే చతికిలపడుతుంది.

# నా వ్యాఖ్యలను ఎవరూ తప్పుగా అనుకోవద్దు: అనసూయ



అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. జబర్దస్త్ షో ద్వారా అనసూయ బాగా పాపులరైన విషయం తెలిసిందే. ఆ షోలో తన యాంకరింగ్ తో పాటూ అందాలతో కూడా ఆకట్టుకుంది అనసూయ. ఓ వైపు యాంకర్ గా చేస్తూనే సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన అనసూయ రామ్ చరణ్ నటించిన రంగస్థలంలో రంగమ్మత్తగా నటించి మంచి గుర్తింపు అందుకుంది. ఆ సినిమా తర్వాత అనసూయ యాంకరింగ్ మానేసి పూర్తిగా సినిమాల వైపు మళ్లింది. రీసెంట్ గా వచ్చి సెన్సేషనల్ హిట్ గా నిలిచిన పుష్ప2లో కూడా అనసూయ నటించిన విషయం తెలిసిందే. సినిమాల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా తన ఫోటోలను, అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటుంది అనసూయ. అప్పుడప్పుడు ఈమె వేసే ట్వీట్స్, అమ్మడు చేసే కామెంట్స్ వల్ల అనవసరమైన వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటుంది అనసూయ. తాజాగా అనసూయ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. నేను నాకు ఎదురైన అనుభవాన్ని, నేను చూసిన సంఘటనలను మాత్రమే షేర్ చేసుకున్నాను తప్పించి ఎవరినీ బ్లేమ్ చేయలేదని, కేవలం అందరికీ అవగాహన రావాలనే అలా మాట్లాడానని, నేను అనని వాటిని అన్నట్టు ఎవరూ ప్రొజెక్ట్ చేయొద్దని అనసూయ పోస్ట్ చేసింది. అంతేకాదు, ఎవరేమనుకున్నా అవేమీ తన క్యారెక్టర్ ను డిసైడ్ చేయలేవని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని, తనను అర్థం చేసుకునే వారికి మాత్రమే తన ప్రేమను అందిస్తానని అనసూయ ట్వీట్ లో పేర్కొంది. దీంతో అనసూయ ఈ ట్వీట్ ఎవరిని ఉద్దేశించి వేసిందనేది ఆసక్తికరంగా మారింది. అయితే రీసెంట్ గా అనసూయ ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఆ ఇంటర్వ్యూలో తన డ్రెస్సింగ్ గురించి, ఫ్యామిలీ గురించి, రిలేషన్‌షిప్ గురించి అనూ ఎన్నో చెప్పుకొచ్చింది. తన వ్యాఖ్యల వల్ల అందరూ అనసూయను నెట్టింట తెగ ట్రోల్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అనసూయ ఆ ట్వీట్ చేసిందని అర్థమవుతుంది. ప్రస్తుతం అనసూయ చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అవుతుంది. అయినా ఇలా వివాదాల్లో నిలవడం అనసూయకు కొత్తేమీ కాదు.

# టీజర్.. తగలబెట్టేసేలా విజయ్ ‘కింగ్‌డమ్’



ఎప్పుడూ కొత్తదనం అ ం ది ం చా ల నే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. ఎప్పుడూ కొత్తదనం అందించాలనే ప్రయత్నంలో విజయ్ దేవరకొండ మరోసారి తన స్టైల్ మార్చాడు. నెక్ట్స్ రానున్న అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టైటిల్ టీజర్ విడుదల కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కంటెంట్ కు తగ్గట్లే కింగ్‌డమ్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా, కథలోని ఇంటెన్స్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్ చూస్తే, విజయ్ దేవరకొండ ఈసారి తన అభిమానులకు హై వోల్టేజ్ యాక్షన్ డోస్ తో సరికొత్త ఫ్లేవర్ అందించబోతున్నాడు అని స్పష్టంగా తెలుస్తోంది. ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలైన టీజర్ లో ‘అలసట లేని భీకర యుద్ధం.. అలలుగా పారే ఎరుల రక్తం. వలసపోయినా.. అలసిపోయినా.. ఆగిపోనిది ఈ రణం... అంటూ ఒక ప్రాంతానికి సంబంధించిన ఊచకోత అంశాలను చూపించారు. చివరికి ఈ అలజడి ఎవరి కోసం అనే లైన్స్ హైలెట్ అవుతున్నాయి. అలాగే రణభూమిని చీల్చుకుని పుట్టే కొత్త రాజుకోసం.. అని దేవరకొండ క్యారెక్టర్ ను పరిచయం చేశారు. కాలాచక్రాన్ని బద్దలుకొట్టి పునార్జన్మనెత్తిన నాయకుడి కోసం అంటూ కథలో ఏదో న్యూ పాయింట్ ఉన్నట్లు హింట్ ఇచ్చేశారు. తారక్ ఇచ్చిన వాయిస్ ఓవర్ టీజర్ కు పవర్ఫుల్ గా సెట్టయ్యింది. అలాగే విజయ్ దేవరకొండ ఖైదీల మధ్య ఉన్న తీరు, గట్టిగా అరిచే విధానం చూస్తుంటే తెలియని భావోద్వేగాలతో ఆ క్యారెక్టర్ ఉండనున్నట్లు అర్థమవుతుంది. అలాగే చివర్లో ఏమైనా చేస్తా సార్.. మొత్తం తగలబెట్టేస్తా అంటూ హీరో చెప్పిన మాటలు కూడా హై వోల్టేజ్ వైబ్ క్రియేట్ చేస్తున్నాయి. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో, యాక్షన్ థ్రిల్లర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. విజువల్స్ చూస్తుంటే అసలు జెర్సీ సినిమా తీసిన దర్శకుడేనా ఈ సినిమా తీస్తోంది అనేలా డౌట్ రాకుండా ఉండదు. నిర్మాత నాగవంశీ చెప్పినట్లు.. గౌతమ్ %ఖ+ఖీ% తీస్తే ఎలా ఉంటుందో అలా ఉంటుంది ఈ సినిమా.. అనేది నిజమయ్యేలా ఉంది. విజువల్ ప్రెజెంట్‌షన్ అద్భుతంగా ఉండటంతో పాటు, ఇందులోని పవర్‌ఫుల్ డైలాగ్స్, విజువల్ ఎఫెక్ట్స్ సినిమా సీరియస్ టోన్‌ను పెంచేశాయి. తమిళంలో సూర్య, హిందీలో రణబీర్ కపూర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. ముగ్గురు స్టార్ హీరోలు తమ గొంతుతో టీజర్‌కి స్పెషల్ ఎలివేషన్ ఇచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజువల్ ట్రీట్మెంట్ టీజర్‌ను మరో లెవెల్‌కి తీసుకెళ్లాయి. టీజర్ విడుదల అనంతరం, సినిమా విడుదల తేదీపై కూడా స్పష్టత వచ్చింది. 2025 మే 30న కింగ్‌డమ్ థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదల తేదీ ప్రకటన వచ్చినప్పటి నుంచి సినిమా మీద అంచనాలు రెట్టింపయ్యాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఇది అత్యంత ప్రాముఖ్యత కలిగిన చిత్రం కానుంది. ప్రేక్షకులు కూడా ఈ టీజర్‌ని అద్భుతంగా రిసీవ్ చేసుకున్నారు. ఇక సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com